Air conditions
up to 50 % discount
Daikin lloyd voltas bluestar lg
Samsung carrier kelvinater etc.
COOLERS AVAILABLE
ADITH ELECTRONICS
9000737332, 9246150400
E-MAIL: adithvrc@yahoo.co.in

# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

MAHESH KUMAR KOVURY
CELL:9885824338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

సంపుటి: 3 సంచిక: 116, పేజీలు - 08
ఆదివారం, జూలై 16, 2023 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## కాంగ్రెస్ కరెంట్ షాక్‌తో బీఆర్ఎస్ షేక్

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య కరెంటు మంటలు చల్లారడం లేదు. టీపీసీసీ చీఫ్ చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నిరసనలు కొనసాగుతున్నాయి. మరోవైపు కాంగ్రెస్ నేతలు 24 గంటల కరెంటుపై సవాళ్లు విసురుతున్నారు. తాము రాజీనామాకు రెడీ.. మీరు రెడీనా అటూ సవాళ్ చేయడంతో అధికార బీఆర్ఎస్‌కు కరెంట్ షాక్ గట్టిగానే తగిలినట్లు అనిపిస్తోంది. కాంగ్రెస్ సవాల్‌ను స్వీకరించడానికి ఎవరూ ముందుకు రాకపోవడం లేదు. అయితే తాము తగ్గామన్న భావన ప్రజల్లో రాకుండా ముఖ్యమంత్రి, ముఖ్యమైన మంత్రులు, నేతలతో ప్రెస్‌మీట్లు పెట్టిస్తున్నారు. కరెంటు మంటలు చల్లారకుండా చూసుకుంటున్నారు.

### రేవంత్ వ్యాఖ్యలతో రగిలిన నిప్పు

ఇటీవల అమెరికాకు వెళ్లిన పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి మూడు ఎకరాల భూమి ఉన్న రైతులకు మూడు గంటల ఉచిత విద్యుత్ సరిపోతుందని అక్కడి ఓ వ్యక్తి అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పాడు. దీనిని తమకు అనుకూలంగా మార్చుకునేందుకు బీఆర్ఎస్ నాయకులు వీడియో మొత్తం ప్లే చేయకుండా మూడు గంటల కరెంటు చాలు అనే మాటలను సోషల్ మీడియాలో వైరల్ చేశారు. అంతటితో ఆగకుండా బీఆర్ఎస్

మిగతా 6లో

## సుప్రీం తలుపుతట్టిన రాహుల్

- సుప్రీంకోర్టును ఆశ్రయించిన రాహుల్ గాంధీ
- పరువునష్టం కేసులో ఊరట కోసం సుప్రీంలో పిటిషన్
- మోదీ ఇంటిపేరుపై చేసిన వ్యాఖ్యలకు రాహుల్‌కు శిక్ష



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) మోదీ ఇంటిపేరుపై చేసిన వ్యాఖ్యలకు కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీకి సూరత్ కోర్టు విధించిన రెండేళ్ల జైలు శిక్షను రద్దు చేయాలని కోరుతూ ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సూరత్ కోర్టు విధించిన జైలు శిక్షను నిలుపుదల చేయాలంటూ ఆయన కింది కోర్టులకు అప్పీలు చేయగా తిరస్కరణకు గురయ్యాయి. ఇటీవల గుజరాత్ హైకోర్టును కూడా రాహుల్ గాంధీ ఆశ్రయించగా అక్కడ కూడా ఎదురు దెబ్బ తగలింది. దీంతో ఆయన సుప్రీంకోర్టు తలుపు తట్టారు. ప్రజా ప్రాతినిధ్య చట్టం ప్రకారం రెండేళ్ల జైలు శిక్ష పడిన ప్రజా ప్రతినిధులు ఎవరైనా సరే తమ పార్లమెంటు సభ్యత్వాన్ని కోల్పోతారు. దీంతో వెంటనే రాహుల్ గాంధీ తన ఎంపీ పదవిని కోల్పోయారు. అయితే ఈ క్రిమినల్ పరువు నష్టం కేసులో రాహుల్ గాంధీకి బెయిల్ దక్కింది. తనకు విధించిన శిక్షపై స్టే విధించాలని తద్వారా లోక్‌సభ సభ్యత్వాన్ని పునరుద్ధరించుకునేందుకు రాహుల్ గాంధీ ప్రయత్నం చేస్తున్నారు. ఒకవేళ సుప్రీం కోర్టులో వేసిన పిటిషన్‌లో రాహుల్ గాంధీకి వ్యతిరేకంగా తీర్పు వస్తే 2024 సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆయన అనర్హులు అవుతారు.

2019 సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా మోదీ అనే పేరును ఉద్దేశించి రాహుల్ గాంధీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దీనిపై గుజరాత్ రాష్ట్రానికి చెందిన బీజేపీ ఎమ్మెల్యే పూర్ణేష్ మోదీ.. సూరత్ కోర్టులో క్రిమినల్ పరువు

మిగతా 6లో

## కార్యకర్తలకు స్ట్రాంగ్ వార్నింగ్

- టీ కాంగ్రెస్‌లో పార్టీ పదవుల లొల్లి
- కాంగ్రెస్ శ్రేణులకు రేవంత్ రెడ్డి హెచ్చరిక
- గాంధీ భవన్‌లో ఆందోళన చేస్తే సస్పెండ్ చేస్తామని వార్నింగ్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో ఎన్నికలు సమీపిస్తున్న వేళ టీకాంగ్రెస్‌లో పార్టీ పదవులు అగ్గి రాజేస్తున్నాయి. పార్టీ పదవుల్లో తీవ్ర అన్యాయం జరుగుతోందంటూ గత కొన్ని రోజులుగా

మిగతా 6లో

## 2.5 కోట్ల ఓట్ల టార్గెట్

### జగన్ వర్సస్ చంద్రబాబు



అమరావతి (ప్రశ్న న్యూస్) ఏపీలో రాజకీయ సమీకరణలు వేగంగా మారుతున్నాయి. ఎన్నికల్లో గెలుపు కోసం సీఎం జగన్ వర్సస్ చంద్రబాబు కొత్త వ్యూహాలకు పదును పెడుతున్నారు. సీఎం జగన్ ఓట్ బ్యాంక్ ను తన వైపు తిప్పుకొనేందుకు చంద్రబాబు ప్రయత్నాలు ప్రారంభించారు. ముఖ్యమంత్రి తన ఓట్ బ్యాంక్ మరింత పెంచుకొనేలా అడుగులు వేస్తున్నారు. ఇద్దరి గెలుపు ఓటములను డిసైడ్ చేసే ఆ 2.5 కోట్ల ఓట్లు ఇప్పుడు ఇద్దరికి అధికారం దగ్గర చేయటంలో డిసైడింగ్ ఫ్యాక్టర్ కానున్నాయి.

### మహిళా ఓట్ బ్యాంక్ పైనే గురి

ఏపీలో ఓట్ బ్యాంక్ పైన లెక్కలు అంచనాలు మొదలయ్యాయి. 2019 ఎన్నికల్లో గెలిచిన సమయం నుంచి 2024 ఎన్నికల పైన జగన్ ఫోకస్ చేసారు. అప్పటికే ఇచ్చిన హామీల అమల్లో తొలి నుంచి వ్యూహాత్మకం గా వ్యవహరించారు. జగన్ అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాలు మహిళలే లబ్ధిదారులుగా ఉన్నారు.

మిగతా 6లో

## ఏపీ వ్యాప్తంగా ఇసుక తవ్వకాలపై నిషేధం లేదు

### ఇసుక రీచ్ లపై సర్కార్ క్లారిటీ



అమరావతి (ప్రశ్న న్యూస్) ఇసుక తవ్వకాలపై సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చిన క్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక ప్రకటన వెలువరించింది. ఇసుక తవ్వకాలపై ఎటువంటి నిషేధం లేదని జగన్ సర్కార్ స్పష్టం చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా ఇసుక తవ్వకాలపై ఎటువంటి నిషేధం లేదని రాష్ట్ర గనులశాఖ సంచాలకులు విజి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. చిత్తూరు జిల్లాలోని అరణీయార్ నదీ పరీవాహక ప్రాంతాల్లో బి-2 (సెమీ మెకనైజ్డ్) కేటగిరిలో 18 ఒపెన్ ఇసుక రీచ్ లకు ఇచ్చిన అనుమతులను న్యాయస్థానం ఉత్తర్వుల మేరకు రద్దు చేశామని తెలిపారు. ఈ రీచ్ లకు సంబంధించి తాజాగా మరో సారి అన్ని రకాల పర్యావరణ అనుమతులను సంస్థ తీసుకోవాల్సి ఉంటుందని వెల్లడించారు. అనుమతులు క్లియరెన్స్ వచ్చిన తరువాతనే 18 రీచ్ ల్లో ఇసుక తవ్వకాలు చేసుకోవచ్చని తెలిపారు. అంతే కాదు పర్యావరణానికి విఘాతం కలిగించేలా వ్యవహరించారంటూ ఈ 18 రీచ్ లపై ఎన్జీటి విధించిన జరిమానాకు సుప్రీంకోర్ట్

మిగతా 6లో

## ఎన్డీఏ సమావేశానికి పవన్ కళ్యాణ్ కు ఆహ్వానం

- జులై 18న ఢిల్లీలో ఎన్డీయే సమావేశం
- పవన్ ను ఆహ్వానించాలని కీలక నిర్ణయం తీసుకున్న ఎన్డీయే
- ఎన్డీయే సమావేశానికి పవన్ తప్పకుండా హాజరవుతారన్న జనసేన పార్టీ



న్యూఢిల్లీ / అమరావతి (ప్రశ్న న్యూస్) జనసేన పార్టీకి, నేతలు కార్యకర్తలలో జోష్ నింపే విషయం ఇది. ఏపీ రాజకీయాల్లో పవన్ కల్యాణ్ గ్రాఫ్ పెరుగుతోందన్న సంకేతాలు కనిపిస్తున్నాయి. వారాహి యాత్రతో దూకుడు పెంచిన పవన్ కల్యాణ్ రాష్ట్ర అధికార పక్షంతో ఢీ అంటే ఢీ అంటున్నారు. ఏపీ రాజకీయాల్లోని ఈ పరిణామాలన్నింటినీ ఢిల్లీ పెద్దలు నిశితంగా పరిశీలిస్తున్నట్టు అర్థమవుతోంది. తాజాగా, ఢిల్లీలో జరిగే ఎన్డీయే సమావేశానికి హాజరు కావాలంటూ పవన్ కల్యాణ్ కు ఆహ్వానం అందింది. జులై 18న ఢిల్లీలో ఎన్డీయే భాగస్వామ్య పక్షాల సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో జనసేనకు కూడా స్థానం కల్పించినట్టు అర్థమవుతోంది.

ఎన్డీయే సమావేశానికి పవన్ తప్పకుండా హాజరవుతారని జనసేన పార్టీ వెల్లడించింది. పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ తో కలిసి ఈ నెల 17 సాయంత్రం పవన్ ఢిల్లీ చేరుకుంటారని వివరించింది.

మిగతా 6లో

## వారికి పట్టాలు ఇవ్వటమేంటి.?

- కేసీఆర్ సర్కార్‌పై షర్మిల ఫైర్

- పోడు పట్టాల పంపిణీ పెద్ద స్కాం
- బడా బీఆర్ఎస్ నేతలకు పట్టాలు
- వైఎస్ షర్మిల సంచలన ఆరోపణలు

మిగతా 6లో



## గంజాయి కేంద్రంగా ఏపీ

- గవర్నర్‌కు ఫిర్యాదు చేసిన నారా లోకేష్

అమరావతి (ప్రశ్న న్యూస్) ఏపీలో వ్యవస్థీకృతంగా సాగుతున్న గంజాయి సాగు, రవాణా గురించి గవర్నర్‌కు నారా లోకేష్ ఫిర్యాదు చేశారు. సుమారు అరగంట సేపు గవర్నర్ అబ్దుల్ నజీర్ తో లోకేష్ సమావేశం అయ్యారు. దేశంలో ఎక్కడా గంజాయి దొరికినా మెడిన్ ఏపీ అనే అంటున్నారని పాదయాత్రలో గంజాయి వినియోగం వల్ల నాశనమైన కుటుంబాల వ్యధలు తన దృష్టికి వచ్చాయని గవర్నర్

మిగతా 6లో



## టార్గెట్ రేవంత్‌గా కేటీఆర్ మాస్టర్ ప్లాన్

### 10 రోజుల పాటు బీఆర్ఎస్ రైతు సమావేశాలకు నిర్ణయం

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను క్యాష్ చేసుకునేందుకు బీఆర్ఎస్ భారీ ఎత్తున ప్లాన్ చేసినట్లు కనిపిస్తోంది. జులై 17 నుంచి 10 రోజుల పాటు బీఆర్ఎస్ రైతు సమావేశాలు నిర్వహించాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ శ్రేణులతో పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రభుత్వం నిర్మించిన ప్రతి రైతు వేదిక వద్ద రైతు సమావేశాలు నిర్వహించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. ఈ నెల 17 నుంచి 10 రోజుల పాటు బీఆర్ఎస్ రైతు సమావేశాలను 3 పంటలు బీఆర్ఎస్

మిగతా 6లో



## యూఏఈ అధ్యక్షుడితో ప్రధాని మోదీ భేటీ

- ఇక నుంచి స్థానిక కరెన్సీలో వాణిజ్యం

- ఫ్రాన్స్ పర్యటన ముగించుకుని యూఏఈ చేరుకున్న ప్రధాని మోదీ
- యూఏఈ పాలకుడితో ద్వైపాక్షిక సంబంధాలపై చర్చలు
- స్థానిక కరెన్సీలో వాణిజ్యం ఒప్పందంపై సంతకాలు

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ఫ్రాన్స్ పర్యటన ముగించుకున్న ప్రధాని నరేంద్ర మోదీ యూఏఈ చేరుకున్నారు. శనివారం యూఏఈ అధ్యక్షుడు షేక్ మహ్మద్ బిన్ జాయేద్ అల్ నహ్యాన్ తో ప్రధాని మోదీ భేటీ అయ్యారు. ఇరువురి మధ్య భారత్-యూఏఈ ద్వైపాక్షిక సంబంధాలు చర్చకు వచ్చాయి. ఇద్దరు నేతలు వివిధ రంగాలకు చెందిన అంశాలపై లోతుగా చర్చించారు. అల్ నహ్యాన్ తో భేటీ అనంతరం ప్రధాని మోదీ స్పందిస్తూ యూఏఈ పాలకుడితో చర్చలు అర్థవంతంగా

మిగతా 6లో



ప్రజాప్రశ్న

హైదరాబాద్, ఆదివారం 16, జూలై 2023

## భద్రతా మండలి 3వ
# వార్షిక జనరల్‌బాడీ మీటింగ్



ఘట్కేసర్ (ప్రశ్న న్యూస్) రాచకొండ కమిషనరేట్‌లోని డి.ఎస్.చౌహాన్ అధ్యక్షతన శనివారం ఇన్ఫోసిస్‌లోని పోచారంలో జరిగిన రాచకొండ భద్రతా మండలి 3వ వార్షిక జనరల్‌బాడీ మీటింగ్‌లో వివిధ సభ్య సంస్థల నుంచి దాదాపు 60 మంది పాల్గొన్నారు.2022-23 వార్షిక



నివేదికను చైర్మన్, జాయింట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ సత్యనారాయణ సమక్షంలో వైస్ చైర్మన్ వెంకటేష్ సంఘం, జనరల్ సెక్రటరీ, సతీష్ వడ్లమూడి, కోశాధికారి గంగదీప్ కోహ్లీ విడుదల చేసారు.2022-23 సంవత్సరానికి సంబంధించిన ఆడిట్ ఫైనాన్షియల్‌లను సమర్పించిన కార్యక్రమంలో కన్వీనర్‌లుగా వ్యవహరిస్తున్న రాచకొండ కమిషనరేట్ డీసీపీలు కూడా పాల్గొన్నారు.సభ్య కంపెనీలకు చైర్మన్, ఆర్ కే ఎస్ సి ద్వారా ప్రశంసా పత్రాలు అందించారు.కమ్యూనిటీకి తిరిగి ఇవ్వాలని అదే అభిరుచిని పంచుకునే మరిన్ని కంపెనీలు ఆర్ కె ఎస్ సి లో చేరి దానిని మరింత విజయవంతం చేయాలని చైర్మన్ కోరారు.

# మాదిగ హక్కుల రాష్ట్ర దండోరా వర్కింగ్ ప్రెసిడెంట్ గా బివి రమణ నియామకం



**అంబర్ పేట (ప్రశ్న న్యూస్)** రాష్ట్ర మాదిగ హక్కుల దండోరా వర్కింగ్ ప్రెసిడెంట్ బీవీ రమణ నియమితులైన సందర్భంగా భారాస పార్టీ అంబర్ పేట ఇంచార్జ్ ఎడ్ల సుధాకర్ రెడ్డి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అంబర్ పేట్ మాజీ కార్పొరేటర్ పులి జగన్ ,భారాస సీనియర్ నాయకులు నగేష్ గౌడ్, మహేష్ గంగపుత్ర, బాలరాజు, వెంకటమ్మ, ఆండాలు,దళిత నాయకులు రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాలు తీసిన ఈత సరదా



**ములుగు (ప్రశ్న న్యూస్)** ఈతకు వెళ్లి ఓ విద్యార్థి మృత్యువాత పడిన ఘటన మర్కుక్ మండలంలోని కొండ పోచమ్మ రిజర్వాయర్ లో శనివారం చోటుచేసుకుంది. ములుగు ఎస్సై రంగా కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ లోని శేర్లింగంపల్లి మండలం మియాపూర్ కు చెందిన ఎండీ అబ్దుల్ ఆసిబ్ (20) డిగ్రీ చదువుతున్నాడు. శనివారం సాయంత్రం అబ్దుల్ అసిబ్ స్నేహితులతో సరదాగా గడిపేందుకు సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలంలోని కొండపోచమ్మ రిజర్వాయర్ కు వచ్చారు. అబ్దుల్ ఆసిబ్ రిజర్వాయర్లో ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోయి గల్లంతయ్యాడు.

# తార్నాక నారాయణ పాఠశాలలో ఘనంగా బోనాల ఉత్సవాలు



**తార్నాక(ప్రశ్న న్యూస్)** తార్నాక నారాయణ ఈ-టెక్నో పాఠశాలలో బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు అమ్మవారి వేషధారణ పోతురాజు వేషాదరాలతో ఎంతో గాను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఏజిఎం బాల పరమేశ్వర్ మాట్లాడుతూ పిల్లల్లో ఆధ్యాత్మికతను, భక్తి భావాన్ని పెంపొందించడానికి ఇలాంటి పండుగలు దోహదపడుతాయని తెలిపారు. పంచభూతాలను గ్రామదేవతలుగా భావించుకొని బోనాన్ని నైవేద్యంగా సమర్పించే సంప్రదాయం వెనుక దాగి ఉన్న శాస్త్రీయ విషయాల గురించి విద్యార్థులకు వివరించారు. పాఠశాల ప్రిన్సిపల్ పర్వీన్ మాట్లాడుతూతెలంగాణ అనగానే అందరికీ గుర్తుకు వచ్చేది బోనాల పండుగ అని, ఈ పండుగకు చాలా ప్రాముఖ్యత ఉన్నదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఈ చాంప్స్ విపి మేరీ, ఈ కిడ్స్ విపి అస్మా, ఏవో మహేందర్, పి ఈ టి నరేష్ పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

# బోయిన్పల్లి మార్కెట్ లో సెలవులో శ్రీనివాసుడు, సేవలో సత్యనారాయణ

**టిఎస్ లో 195 మార్కెట్లల్లో అతి పెద్ద మార్కెట్ బోయిన్పల్లి మార్కెట్.**

**బోయిన్పల్లి మార్కెట్లో గత కొంత కాలంగా అధికారికి కమిటీకి కోల్డ్ వార్.**

**బదిలీ అవుతానేమో అని ముందుగానే దీర్ఘకాలిక సెలవులో గ్రేడ్ వన్.**

**డైరెక్టర్ కార్యాలయంలో మూడ్రోజుల క్రితం హైడ్రామా.**

**గ్రేడ్ వన్ "2"మన్స్ లీవ్, వెంటనే గ్రేడ్ "2"కి బాధ్యతలు.**

**గ్రేడ్ "టూ"ఇంచార్జ్ బాధ్యత తీసుకోకముందే మార్కెట్ ట్రాఫిక్ జామ్ తో జాబ్ పోయినంత పనైంది. అనుభవం లేని వారితో పెద్ద మార్కెట్ బాధ్యతలా ?**

**కొంటి సాకులతో కుంటున పడెస్తున్న సమస్యలు. కొండెక్కిన కూరగాయల ధరలు నిన్న"27"వేల టన్నుల అరవెల్స్,అయిన దిగిరాని ధరలు. బోయిన్పల్లి మార్కెట్ని గాలికి వొదిలేసిన ఉన్నతఅధికారులు. ఇరవై ఏడు వేల టన్నుల అరవెల్స్ రాక,ఏడుగురి సెక్యూరిటీలతో డ్యూటీ.**

**అధికారులు కార్యాలయానికి పరిమితం, ట్రాఫిక్ జామ్తో కమీషన్ ఏజెంట్లు పరిషాన్.**







కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) రసవత్తరమైన నాటకాలు బోయిన్పల్లి మార్కెట్లో చోటు చేసుకుంటున్నాయి.ఉహకందన్ని ఊహాగానాలు ఊరంతా చెక్కర్లు కొడుతున్నాయి.డాక్టర్.బీ.ఆర్.అంబేద్కర్ కూరగాయల మార్కెట్ యార్డు లో గలటాలతో పొద్దెక్కుతుంది.ఆసియాలోనే అతిపెద్ద నెంబర్ వన్ మార్కెట్ అంటేబోయిన్పల్లి మార్కెట్.అలాంటి మార్కెట్ యార్డును గాలికి వదిలేశారు ఉన్నత అధికారులు.పీయం , సీఎంలకుబోయిన్పల్లి మార్కెట్ సుపరిచితం.తెలంగాణ రాష్ట్రం లో ఉన్న 195 మార్కెట్ యార్డులల్లో అతిపెద్దది, అత్యంత మార్కెట్ ఫీజు (సుమారు పద్నాలుగు కోట్లు పై మాటే) వసూల్ అవుతుంది.దేశంలో ఉన్న ఇరవై తొమ్మిది రాష్ట్రంల్లో, పంతొమ్మిది రాష్ట్రాలనుంచి వివిధ రకాల కూరగాయలు బోయిన్ పల్లి మార్కెట్ యార్డుకు తరలివస్తారు.అలాంటి పేరుగాంచిన గొప్ప మార్కెట్లో గడిచిన మూడేళ్లలో ఎంతో అవినీతితో పాటు మౌళికసమస్యలతోసతమతమవుతున్న, డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్, డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ మార్కెటింగ్ శాఖ అధికారులుపట్టించుకోకపోవడం వల్లేనే స్థానిక సమస్యలు మరింత జటిలం అవ్వడానికి కారణం అయ్యారు.ఇదంతా నాణానికి ఒక వైపు మరో వైపు మరో సరికొత్త అంశం తెరపైకి వచ్చింది.2019/11/22 నా బోయిన్పల్లి మార్కెట్ యార్డు కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన ఎల్ శ్రీనివాస్.మూడురోజుల క్రితం దీర్ఘకాలిక సెలవులో వెళ్లిపోయారు.ఇక్కడే అసలు కిటుకు మొదలైంది.సామాన్యులకి అందుబాటులో కూరగాయలు ధరలు లేకపోవడం ఎది కొందామన్న వందపైమాటే అసలే కూరగాయల ధరలు రోజు రోజు కి పెరుగుతూ ప్రజలను నానాఇబ్బందులకి గురి చేస్తున్న మండుతున్న ప్రస్తుత ధరల పై ఫోకస్ చేయాల్సిన డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్, డైరెక్టర్ ఆఫ్ వ్యవసాయ మార్కెటింగ్ సంచాలకులు సామాన్యులకిసెగ పుట్టిస్తున్న ధరల పెంపు నుంచి బయటవేయాల్సిన బాధ్యత మరచి, బోయిన్పల్లి మార్కెట్ యార్డు ఉన్నత శ్రేణి అధికారి కి దీర్ఘకాలిక సెలవులకు ఎలా అనుమతి ఇస్తారని పలువురు ప్రశ్నిస్తున్నారు.ఏ శాఖలో నైనాఉన్నత అధికారులు రెండు ఏళ్ళు విధులు నిర్వహిస్తారు ఆపై బదిలీ పై వెళ్తారు.కానీ బోయిన్పల్లి మార్కెట్లో కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిమూడు సంవత్సరాల ఎనిమిది నెలలు గడుస్తున్నా బదిలీ మాట పక్కకు పెట్టి దీర్ఘకాలిక సెలవుకు అనుమతి ఇవ్వడమేంటి ఉన్నత అధికారులు అని మార్కెట్లో అందరి నోటా ఇదే మాట.రెండు మాసాల తరువాత సార్వత్రిక ఎన్నికలు నోటిఫికేషన్ విడుదలఅయిన తర్వాత బదిలీలు ఉండవని ఆలోచనేవో అని అనుకుంటున్నారు మరికొందరు.ప్రస్తుతం బోయిన్పల్లి మార్కెట్లో గ్రేడ్ "3"గా బాధ్యతలు చేపట్టి, మొన్నీమధ్య గ్రేడ్ "టు"గా పదోన్నతి పొందిన జె.సత్యనారాయణ కి ఆసియాలోనే అతిపెద్ద నెంబర్ వన్ అయిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కూరగాయల మార్కెట్ ఇంచార్జ్ గా బాధ్యతలు చేపట్టాలని డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్, డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ లక్ష్మీ బాయి ఉత్తర్వులు జారీ చేయడం విడ్డూరంగా ఉందన్నారు.కానీ సార్ బాధ్యతలు స్వీకరించక ముందే మార్కెట్ యార్డు కి రెగ్యులర్గాఇరవై వేల టన్నుల అరవెల్స్ వస్తుంటాయి, కానీ నిన్న శనివారం మాత్రం ఇరవై ఏడు వేల టన్నుల అరవెల్స్ రావడంతో మార్కెట్ మొత్తం ట్రాఫిక్ జామ్తో బేజారెత్తి పో యారు కమీషన్ ఏజెంట్లు. కంటబడిన వారికి కుంటిసాకులు చెప్పి కాలయా పన చేశారని విసుక్కుంటూ న్నారు కమిషన్ ఏజెంట్లు.గతంలో ఏ పెద్ద మార్కెట్లో పని చేసిన అనుభవం వుందా అంటే సమాధానం లేదు.బోయిన్పల్లి మార్కెట్లో స్టాఫ్ వివరాలు ఇలా ఉన్నాయి.ఏడు మంది డీఈవోలు, ఇద్దరు వాచ్ మెన్లు,ఒకఅటెండర్, ముగ్గురు నైట్ డ్యూటీ లో విధులు నిర్వహిస్తున్నారు,నాలుగురు బిడ్డింగ్ రాస్తారు, ఇద్దరు గార్డెనింగ్ కి నీళ్ళుపడుతారు,ఒకరు టీ, కాఫీలకు పరిమితమయ్యారు, గడిచిన పది రోజుల క్రితం ఏడుగురు ఉద్యోగులు భరత్ నగర్ మార్కెట్ యార్డు కి బదిలీ అయ్యారు, ఛైర్ పర్సెన్ వద్ద ఒక అటెండర్, మూడున్నర సంవత్సరాల క్రితం బోయిన్పల్లి మార్కెట్ యార్డు నుంచి వ్యవసాయ శాఖ మంత్రి వద్దకు రమేష్ అనే వ్యక్తిని బదిలీ,మరో వ్యక్తిని ప్రధాన కార్యాలయానికిబదిలీ చేశారు.యార్డులో సూపర్వైజర్ల సంఖ్య ఒకటి,అది కూడా ప్రస్తుతం "హాజ్ యాత్ర "సెలవులో వెళ్లిన సూపర్వేజర్.ఇలా చాంతాడంత లిస్టులో సగానికి సగం స్టాఫ్ లేక ఇబ్బందులు పడుతున్నమార్కెట్, గ్రేడ్ "2" అధికారి విధులకు న్యాయం చేయగల్గు తాడా అంటే కష్టమే అంటున్నారు బోయిన్పల్లి మార్కెట్ కమిషన్ ఏజెంట్లు.ఉదాహారణకు నిన్న మార్కెట్ని అష్టాద్రిగబంధం చేసిన ట్రాఫిక్ జాం నీ గాలికి వదిలేశారు.ఎం చేసేది లేక వాహనాలపైనే వ్యాపారం నిర్వహించామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు సదరు కమీషన్ ఏజెంట్.రాష్ట్రంలో కార్యదర్శి అనివార్య కారణాలతో బదిలీ కానీ, సెలవులో వెళ్లే, అప్పుడు గ్రేడ్ "2"అధికారి (ఇండిపెండెంట్ ఇంచార్జ్ గా బాధ్యతలు చేపట్టోచ్చు) స్వాతంత్ర్య ప్రతిపత్తి గా గ్రేడ్ వన్ అధికారి గా ఎక్కడ విధులు నిర్వహించినా దాఖలాలు లేకపోవడానికి కారణం ఈమధ్యనే గ్రేడ్"2"పదోన్నతి పొందారు, ఇలాంటి అధికారికిఏ నమ్మకం తో అధికార బాధ్యతలు అప్పజెపుతారని పలువురు ప్రశ్నిస్తున్నారు.ఉదాహరణకు కొన్నిమార్కెట్లల్లో ఇండిపెండెంట్ ఇంచార్జ్ బాధ్యత తీసుకోవడం సందర్భాలు లేకపోలేదు. అదిగాక మార్కెట్ అధికారులు మార్కెట్ కార్యాలయానికే పరిమితం , కానీ యార్డు సందర్శించాల్సినపని మాది కాదంటూ బాహాటంగానే కమిటీ సభ్యులతో చర్చించడం హాస్యాస్పదంగా ఉందంటు న్నారు సభ్యులు.ఏదేమైనా బోయిన్పల్లి మార్కెట్ భవిష్యత్తులో ఇంకెన్ని కొత్త కొత్త విషయాలను పరిచయం చేస్తుందో చూడాలి.



# విషకూరగంప!

- కూరగాయలపై హానికర రసాయన అవశేషాలు
- రాజధానిలో అమ్ముతున్నవాటిపై ఉన్నట్లు గుర్తింపు
- జాతీయ మొక్కల ఆరోగ్య నిర్వహణ సంస్థ నివేదికలో వెల్లడి
- శుభ్రం చేయకుండా తింటే ఆరోగ్యానికి దెబ్బే

**హైదరాబాద్ :** కూరగాయలు నవనవలాడున్నాయని కొని తెచ్చుకుని, సరిగా శుభ్రం చేయకుండా తిన్నారో? అంతే సంగతులు. అవి మీ ఆరోగ్యాన్ని పీల్చిపిప్పిచేయడం ఖాయం. ఎందుకంటే హైదరాబాద్ నగరంలో అమ్ముతున్న పలు రకాల కూరగాయలపై హానికర, నిషేధిత రసాయన అవశేషాలున్నట్లు 'జాతీయ మొక్కల ఆరోగ్య నిర్వహణ సంస్థ'(ఎన్ఐపీహెచ్ఎం) ప్రయోగశాలల్లో గుర్తించింది. నగరంతో పాటు, చుట్టుపక్కల ప్రాంతాల్లోని మార్కెట్లలో విక్రయించే కూరగాయలను ఈ సంస్థ ప్రతినిధులు నెలకోసారి కొని తీసుకెళ్లి ప్రయోగశాల్లో పరీక్షించారు. వాటిలో నిషేధిత రసాయనాల అవశేషాలు మోతాదుకు మించి ఉన్నట్టు గుర్తించారు. గత ఆరు నెలల కాలంలో నెలవారీ నివేదికల్లో గుర్తించిన 'చేదు నిజాలను' తాజాగా సంస్థ వెల్లడించింది. గత నెలలో హైదరాబాద్‌లోని అల్వాల్, మెహిదీపట్నం రైతుబజార్ల నుంచి సేకరించిన 20 నమూనాల బెండకాయలను శాస్త్రవేత్తలు పరీక్షించారు. 15 నమూనాలపై హానికర రసాయనాలున్నట్లు గుర్తించారు. ఎసిటామిప్రిడ్, ఎసిఫేట్, కార్బండిజమ్, బుప్రోజిన్ రసాయనాలు వీటిపై ఉన్నట్టు తేల్చారు. నాలుగు నమూనాలపై చాలా ఎక్కువ మోతాదులో రసాయన అవశేషాలున్నట్టు గుర్తించి అవాక్కయ్యారు. మన మార్కెట్లల్లో ఎలాంటి కూరగాయలు లభ్యమవుతున్నాయో చెప్పేందుకు ఇది ఓ ఉదాహరణ మాత్రమే. పంటకు తెగులు సోకిన పక్షంలో దాని నియంత్రణకు ఏ మందును, ఎంత మోతాదులో పిచికారీ చేయాలనే అంశంలో నిర్ణీత ప్రమాణాలున్నా వాటిని ఎవరూ పాటించడం లేదు. ఆయా మందుల ప్యాకెట్లపై ఉండే వివరాలను రైతులు చదవడం లేదు. పురుగుమందుల దుకాణాల వ్యాపారులు, తమకు ఎక్కువ కమీషన్ వచ్చే.. అనుమతి లేని అత్యంత విషపూరిత రసాయన మందులను రైతులకు సిఫార్సు చేస్తున్నారు. రైతులూ వాటిని విచ్చలవిడిగా పంటలపై పిచికారీ చేస్తున్నారు. ఆయా ఉత్పత్తులను తిన్న మనుషుల కడుపులోకి నేరుగా ఆయా రసాయనాలు వెళ్తున్నాయి. ఈ కారణంగా కడుపు మంట, కడుపులో పేగులకు పుండ్లు, క్యాన్సర్ వంటి అనేక రోగాల పాలవుతున్నారు. "ఉదాహరణకు అల్వాల్ మార్కెట్‌లో కొన్న బెండకాయల నమూనాలపై 'ఎసిటామిప్రిడ్' అవశేషాలు కిలోపై 0.11 నుంచి 0.14 మిల్లీగ్రాములున్నట్లు గుర్తించాం. ఈ మందు 0.1 మిల్లీగ్రాముకు మించి ఉండరాదని 'భారత ఆహార భద్రత ప్రమాణాల మండలి'(ఎఫ్ఎస్ఎస్ఏఐ) నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి. మెహిదీపట్నంలోని బెండకాయలపై బుప్రోజిన్ రసాయనం 0.3 మి.గ్రాములుంది. ఇది ఇక 0.1 మి.గ్రా.కు మించి ఉండరాదు" అని శాస్త్రవేత్తలు 'ఈనాడు'తో పేర్కొన్నారు.



**నిషేధిత మందుల వినియోగం :** బెండ మొక్కకు తెలుగు సోకినా ఎసిఫేట్, కార్బండిజమ్ రసాయన మందులను పిచికారీ చేయడానికి వీలు లేదు. దీనిని చల్లమని వ్యవసాయ శాస్త్రవేత్తలు సిఫార్సు చేయలేదు. అల్వాల్ కూరగాయల మార్కెట్‌లో కొన్న బెండకాయలపై ఎసిఫేట్ అవశేషాలు మెండుగా ఉన్నాయి. అల్వాల్‌లో కొన్న బెండకాయలపై కిలోకు గరిష్ఠంగా 0.13 మిల్లీగ్రాముల వరకూ ఆ రసాయన మందు ఆనవాళ్లు ఉన్నట్టు ప్రయోగశాలలో గుర్తించారు. లి మెహిదీపట్నంలో కొన్న ఒక నమూనాలోని బెండకాయలపై అనుమతిలేని ఎసిఫేట్, కార్బండిజమ్ రసాయన మందులు రెండూ ఉన్నట్టు వెల్లడైంది. కీరదోస కాయల్లో నిషేధిత, అత్యంత విషపూరితమైన మెటాలక్సిల్, క్లోరిపైరీఫాస్, కార్బొఫ్యూరాన్ రసాయనాలు ఉపయోగిస్తున్నారు. శంషాబాద్, మెహిదీపట్నం మార్కెట్లలో సేకరించిన నమూనాల్లో వాటి అవశేషాలను శాస్త్రవేత్తలు గుర్తించారు. కిలో కీరదోసపై గరిష్ఠంగా 7 నుంచి 8 మిల్లీగ్రాముల నిషేధిత రసాయనాలున్నట్టు తేల్చారు.



**తింటే టమా'రా'!** ప్రజలంతా ఎక్కువగా, అన్ని రకాల కూరల్లో వినియోగించే టమాటాలపైనా రసాయనాల అవశేషాలు అధికంగా ఉంటున్నాయి. టమాటా పైరుపై 'బ్యాటాక్లోర్' రసాయన మందును చల్లడం నిషిద్ధం. శంషాబాద్‌లో కొన్న టమాటాలపై కిలోకు 0.6 మి.గ్రా.ల వరకూ ఆ రసాయనం ఉంది. క్యాబేజీ పైరుపై కొన్ని పురుగు మందులు చల్లడానికి వీల్లేదనేది శాస్త్రవేత్తల సిఫార్సు. శంషాబాద్‌లో 20 నమూనాలను పరీక్షిస్తే ఐదింటిపై నిషేధిత 'అలక్లోర్, మెలాథియాన్' అవశేషాలున్నాయి. కిలోకు గరిష్ఠంగా 0.21 మి.గ్రాముల వరకు వాటి ఆనవాళ్లు ఉండటం ప్రమాదకర పరిణామమే.

## మంథని నూతన ఎస్ఐ ని మర్యాదపూర్వకంగా కలసిన మంత్రపురి ప్రెస్ క్లబ్ విలేకరుల బృందం




మంథని( ప్రశ్న న్యూస్) మంథని కి బదిలీపై వచ్చిన నూతన ఎస్సై మధుసూదన్ రావును మంత్రపురి ప్రెస్ క్లబ్ విలేకరుల బృందం మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్సైని కలిసిన వారిలో మంత్రపురి ప్రెస్ క్లబ్అధ్యక్షులు గడిపెల్లి అజయ్, ప్రధాన కార్యదర్శి దాసరి రాజేశం సభ్యులు రఫీక్, రాజ్ కుమార్,శ్రీధర్,వెంకన్న ఉన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలి

### సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు బూడిద గణేష్

మంథని (ప్రశ్నన్యూస్ ) మంథని ఎంపీడీవో కార్యాలయం ముందు సమ్మె చేస్తున్న



గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు మద్దతుగా మంథని మున్సిపల్ కార్మికులు పురవీధులుగా ర్యాలీ తీసి వారి సంపూర్ణ మద్దతు ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులు వారి యొక్క న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని గత పది రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తున్నప్పటికీ ఇప్పటికీ కూడా రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమని అన్నారు .రాష్ట్ర ప్రభుత్వం మల్టీపర్పస్ విధానాన్ని తీసుకువచ్చి గ్రామపంచాయతీ కార్మికులపై అధిక భారం మోపిందని అన్నారు ,వారికి ఒక గుర్తింపు లేకుండా చేసిందని కూడా అన్నారు. కరోనా విపత్కర సమయంలో గ్రామపంచాయతీ కార్మికులకు సేవలు వల్లనే గ్రామాలు సురక్షంగా ఉన్నాయని అన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించడం కోసం వారి యొక్క సంఘ నాయకులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్చలకు పిలిచి వారి యొక్క సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు చింతల గోవింద్, ఎడ్లపల్లి రాజయ్య, చందు, గ్రామపంచాయతీ సిబ్బంది కొమురయ్య ,అశోక్ ,రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మంథని కోర్టులో న్యాయ విజ్ఞాన సదస్సు




మంథని( ప్రశ్న న్యూస్ )మంథని కోర్టులో శనివారం తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర కళాశాల విద్యార్థులతో ర్యాగింగ్ నిరోధక చట్టంపై న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జీ ఇ. భారతి, న్యాయవా దులు రగోతం రెడ్డి ఆంజనేయులు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రచారకమిటీ కో చైర్మన్ గా పొంగులేటి నియామకం హర్షణీయం

### వచ్చే ఎన్నికల్లో సత్తా చాటుతాం





కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో అధికారం కైవసం చేసుకునేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న కృషి అందరికి తెలిసిందే. ఇదే క్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి కి టీపీసీసీలో చోటు కల్పించి ప్రచార కమిటీ కో ఛైర్మన్ గా పదవి బాధ్యతలు ఇవ్వడం శుభ పరిణామమని జిల్లా కాంగ్రెస్ నాయకులు ఊకంటి గోపాల్ రావ్, టిపిసిసి సభ్యులు నాగా సీతారాములు అన్నారు. పొంగులేటికి ప్రచార కమిటీలో పదవి ఇవ్వడంతో కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ శ్రేణులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులతో కలసి కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద బాణసంచా పేల్చి, కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచి పెట్టారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం జై కాంగ్రెస్, జై పొంగులేటి నినాదాలు చేస్తూ బాణసంచాలను పేల్చారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు నాగా సీతారాములు, ఊకంటి గోపాలరావు, ఆళ్ల మురళి, తూము చౌదరి, నాగేంద్ర త్రివేది, ఎర్రంశెట్టి ముత్తయ్య, దేవరగట్ల ప్రసాద్, చింతలపూడి శేఖర్, గోరేబాబు, దుర్గారావు, సత్యనారాయణ రెడ్డి, గౌస్, పూనం శీను, ఆకునూరి కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమపట్టాను రద్దు చేయాలి

### కబ్జా స్థలాన్ని కులసంఘానికి అప్పగించాలి

### న్యాయం చేసే వరకు పోరాటం ఆగదు

### : మాజీ కౌన్సిలర్ లక్ష్మీబాయి



కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) కుల సంఘానికి (ఎస్సీ కమ్యూనిటీ కోసం కేటాయించిన స్థలం) చెందిన భూమిని కబ్జా చేసి అక్రమంగా రిజిస్ట్రేషన్ పట్టాను చేయించుకున్నారనీ ఆ ఇంటి పట్టాను రద్దు చేసి అందుకు కారణమైన అందరిపై చర్యలు తీసుకోవాలని మాదిగ కుల సంఘం సభ్యురాలు వై.లక్ష్మీబాయి అధికారులను డిమాండ్ చేశారు. శనివారం కొత్తగూడెం గాజుల రాజం బస్తీలోని ఆక్రమణకు గురైన కుల సంఘానికి చెందిన స్థలం వద్ద విలేకరులతో లక్ష్మీబాయి మాట్లాడారు. కమ్యూనిటీ స్థలాన్ని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్న బొప్పి రాజేశ్వరీతో పాటు పట్టా చేసిన అధికారులపై జిల్లా ఉన్నతాధికారులు కమిటీ వేసి విచారణ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తమ కుల సంఘంకు చెందిన భూమిని కబ్జా నుండి రక్షించాలని అక్రమంగా బొప్పి రాజేశ్వరీ పొందిన పట్టాను రద్దు చేసి ఆ భూమిని తిరిగి తమకు స్వాధీనం చేసి తమకు న్యాయం చేయాలని కోరారు. కుల సంఘానికి చెందిన స్థలంను తిరిగి అప్పగించకపోతే తహసీల్దార్, ఆర్డీవో, కలెక్టర్ కార్యాలయాల వద్ద పోరాటానికి సిద్దమని హెచ్చరించారు. కుల సంఘంలో సభ్యురాలు కాని బొప్పి రాజేశ్వరీ (భర్త కృష్ణ లేట్ ) ఎస్సీ కమ్యూనిటీ స్థలంలో ఇల్లు లేనప్పటికీ ఖాళీ స్థలంలో ఇల్లు ఉన్నటు చూపించి అక్రమంగా రిజిస్ట్రేషన్ను చేయించుకుందనీ ఆరోపణలు చేశారు. 1985లో నిరుపేద దళితులైన తాము సర్వే నెంబర్ 143లో ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకుని నివసించామని ఆ సమయంలో కె. శంకర్ గౌడ్ అనే వ్యక్తి ఆ స్థలం తమదని కోర్టుకు వెళ్లినట్టు తెలిపారు. ఈ స్థలం తమదని 16 మంది దళితులపై కె.శంకర్ గౌడ్ కొత్తగూడెం సివిల్ కోర్టులో దావా వేశాడని ఆ కేసులో 9-02-1996 లో దళితులకు అనుకూలంగా తీర్పును ఇచ్చిందని తెలిపారు. ఈ స్థలం విషయంలో కోర్టులో రాజేశ్వరీ వేసిన దావాను కూడ కొట్టి వేసిందని, అయినా కోర్టును దిక్కరించి కుల సంఘానికి చెందిన స్థలంలో అక్రమంగా రిజిస్ట్రేషన్ పట్టా చేయించుకుని ఇల్లు కట్టుకుందని ఆ స్థలం కోసం ఏర్పాటు చేసిన కమిటీ సమయంలో రాజేశ్వరీకి నిండా ఆరేళ్లు కూడా లేవని, అసలు ఆమె తమ బస్తీకి చెందినది కాదని అలాంటిది ఆమెకు ఎలా స్థలం వర్తిస్తుందని ప్రశ్నించారు. అధికారుల చుట్టు ఎంత తిరిగినా న్యాయం జరగలేదని అన్నారు. 2020 ఏడాది నుండి ఎమ్మార్వోకు, ఆర్డీవోకు, కలెక్టర్లకు ఆ స్థలం ఎస్సీ కమ్యూనిటీ కోసం కేటాయించిందని ఎవరికి రిజిస్ట్రేషన్ చేయవద్దనీ ఫిర్యాదు చేశామని అయినా తమకు న్యాయం జరగలేదని ఆరోపించారు. అధికారులు ఒక కుల సంఘానికి చెందిన స్థలం అని తెలిసినప్పటికి ఎలా రిజిస్ట్రేషన్ చేస్తారని ప్రశ్నించారు. అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసి ఎస్సీ కమ్యూనిటీ కోసం స్థలం లేకుండా చేశారని అలా చేసిన అధికారులను గుర్తించి ఉన్నతాధికారులు కమిటీని ఏర్పాటు చేసి విచారణ చేసి తమకు న్యాయం చేయాలని కోరారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి న్యాయం చేయాలనీ లేని పక్షంలో ఎమ్మార్వో, ఆర్డీవో, కలెక్టర్ కార్యాలయాల వద్ద ఆందోళనలతో తమ పోరాటం కొనసాగుతుందని న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని వై. లక్ష్మీబాయి హెచ్చరించారు.

## తొట్టెల ఊరేగింపుకు రావాలని చీకోటి ప్రవీణ్ కు ఆహ్వానం



ఉప్పల్ (ప్రశ్న న్యూస్) రామంతపూర్ డివిజన్ వాసవి నగర్ కాలనీలో మహాకాళి అమ్మవారి తొట్టెల ఊరేగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చీకోటి ప్రవీణ్ కి ఆహ్వానం అందించిన వాసవి నిర్మాణ సంస్థ చైర్మన్ ధనరాజ్ గుప్త ఈ సందర్భంగా చీకోటి ప్రవీణ్ మాట్లాడుతూ హైదరాబాద్ లో లాల్ దర్వాజా మహంకాళి బోనాల ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించే బోనాల జాతరకు వేలాది మంది భక్తులు విచ్చేసి అమ్మవారి ఆశీస్సులు తీసుకుంటారని యువకులు పలహారం బండి తొట్టెల ఊరేగింపు కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తారని ప్రశాంత వాతావరణంలో ఊరేగింపు కార్యక్రమాలు జరుపుకోవాలని యువకులు ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఈ సందర్భంగా చీకోటి ప్రవీణ్ అన్నారు.ఈ కార్యక్రమంలో నాగుల శ్రీనివాస్, విగ్నేశ్వర్ రాజు, సుంకోజు శేఖర్, చిలుక శ్రీనివాస్, సంపత్ గుప్త, వద్దూరి శ్రీనివాస్, రఘురాం, తదితరులు పాల్గొన్నారు.

## మంథని తాహసిల్దార్ కార్యాలయంలో అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ సమావేశం



మంథని( ప్రశ్న న్యూస్) మంథని అసెంబ్లీ నియోజక వర్గ రాజకీయ పార్టీల అధ్యక్షులతో తహసిల్దార్ కార్యాలయంలో సమావేశం నిర్వహించడం జరిగింది. శనివారం మధ్యాహ్నం తహశీల్దార్, మంథని కార్యాలయంలో త్వరలో తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల నిర్వహణలో భాగంగా మంథని అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ గురించి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఇన్చార్జి తహసిల్దార్ గిరి, ఆర్ఐ లు రాజిరెడ్డి, త్రివేణి వివిధ రాజకీయ పక్షాలకు చెందిన నాయకులు భత్తుల సత్యనారాయణ, బెజ్జంకి దిగంబర్, మేండె రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రశ్న వార్తకు స్పందించిన నాయకులు

### మంథనిలోని సమీకృత సంక్షేమ బాలుర వసతి గృహాన్ని సందర్శించిన కాంగ్రెస్ నాయకులు.



మంథని( ప్రశ్న న్యూస్) మంథని బాలుర వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థులతో సమస్యను అడిగి తెలుసుకున్నరు వసతిగృహంలో విద్యార్థులు తాము ఎదుర్కొంటున్న పలు ప్రధాన సమస్యలను కాంగ్రెస్ నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. తాగునీరు, వాడకం నీరు సక్రమం గా అందడంలేదని విద్యార్థులు తెలియజేయడం జరిగింది. ఈ హాస్టల్లో పశువులు. పందులు సంచరించడం.ఈ సమస్యను ఫోన్ లో అధికారులు దృష్టికి తీసుకు వెళ్లిన కాంగ్రెస్ నాయకులు . ఈ కార్యక్రమంలో నాయకులు టిపిసిసి. ఈసీసీ సభ్యులు శశి భూషణ్ కాచే, సెగ్గెం రాజేష్, మంథని మున్సిపల్ కౌన్సిలర్ పేంద్రీ రామ, సింగల్ విండో డైరెక్టర్ రవికంటి సతీష్, నాయకులు కుదుదుల వెంకన్న, బూడిద శంకర తదితరులు పాల్గొన్నారు

## ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన ప్రతి ఒక్కరు నమోదు చేసుకోండి

## : సిఫెల్ కాలనీ అధ్యక్షుడు సుభాష్



మల్కాజిగిరి (ప్రశ్న న్యూస్) ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన పథకం కింద, రాష్ట్ర, కేంద్ర తెలుపు రేషన్ కార్డు కలిగి ఉన్న వ్యక్తులు, మల్కాజిగిరిలోని సిఫెల్ కాలనీ తూర్పు ఆనంద్బాగ్లో ఒక అవగాహన కార్యక్రమం, రిజిస్ట్రేషన్ క్యాంప్ ను ఏర్పాటు చేశారు. ఈ యోజన కుటుంబానికి 5 లక్షల వైద్య కవరేజీని అందిస్తుంది. కాలనీ ప్రెసిడెంట్ సుభాష్ అతని ప్రధాన సభ్యులు ఇంటింటికీ ఈ పథకం గురించి విశదీకరించి నివాసితులు ప్రయోజనాన్ని సక్రమంగా వినియోగించుకునే విధంగా చేసారు. చాలా మంది వాచ్మెన్గా, పనిమనిషిగా, రోజువారీ కూలీలుగా పనిచేస్తున్నందున ఈ పథకం గురించి తెలియని ఇతర చిన్న వ్యాపారులు సంతోషంగా ఉన్నారు సేవలను పొందుతున్నారు. ఈ కార్యక్రమం విజయవంతమైంది సుమారుగా చాలా మంచి సభ్యులను కలిగి ఉంది. కాలనీ పొరుగు కాలనీకి చెందిన 112 మంది వ్యక్తులు నమోదు చేసుకున్నారు. సహాయాన్ని అందించినందుకు దాని కోసం చేసిన ఏర్పాట్లకు మేము ఆనంద్బాగ్ పాఠశాల యాజమాన్యానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.ఏదైనా ప్రమాదాలు జరిగినప్పుడు, లేదా అత్యవసర పరిస్థితుల్లో నైతికంగా తప్ప ఆర్థికంగా సహాయం చేయలేకపోవచ్చు. కానీ కుటుంబాలను సందర్శించి, నమోదు చేయమని వారిని అడిగినప్పుడు, ఆ సమయంలో ఇది ఖచ్చితంగా సహాయాన్ని అందిస్తుంది కాబట్టి మాకు సంతోషాన్ని కలిగించిందన్నారు. తెలంగాణ ప్రభుత్వంఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజనపూర్తి ఉచితంగా రూ. 5 లక్షల వరకు కుటుంబం లోని ప్రతి ఒక్కరికి ప్రైవేట్ , ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం చేయించుకోవచ్చు.

## కుల సంఘాల ఆత్మగౌరవ భవనాలకు స్థలాల పరిశీలనా



మహేశ్వరం (ప్రశ్న న్యూస్) మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని జల్ పల్లి మున్సిపాలిటీ, గణేష్ నగర్ లో స్థలములో గతంలో మన ప్రియతమ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కులసంఘాల పెద్దలకు ఇచ్చిన మాట ప్రకారం ఆ స్థలాన్ని తెలంగాణ రాష్ట్ర యువ నాయకులు జాతీయ మీడియా స్పోక్స్ పర్సన్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులు, కుల సంఘాల పెద్దలు,నాయకులతో కలిసి పర్యటించడం జరిగినది.ఈ కార్యక్రమంలో కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ త్వరలో కుల సంఘాల ఆత్మగౌరవ భవనాలు నిర్మించుకొనుటకు స్థలము కేటాయించడం జరుగుతుందని తెలిపారు.ఈ యొక్క కుల సంఘాల స్థలం విషయంలో సహకరించిన సుకుమార్ రెడ్డికి జల్ పల్లి గ్రామం తరపున పెద్దలు మాజీ సర్పంచ్, ప్రస్తుత మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యులు సూరెడ్డి కృష్ణారెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.తధానంతరం ప్రజాప్రతినిధులు, నాయకులు,కుల సంఘాల పెద్దలు, ప్రజలు సంతోషం వ్యక్తపరుస్తూ మంత్రివర్యులకు, యువ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశార.

## ఎన్.ఎం.సి ని మోడల్ కార్పొరేషన్ గా తీర్చిదిద్దుతాం

### : ఎమ్మెల్యే కేపీవీ



కుత్బుల్లాపూర్ (ప్రశ్న న్యూస్) నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 90వ రోజు "ప్రగతి యాత్ర"లో భాగంగా నిజాంపేట్ 26వ డివిజన్ లో ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక మేయర్ కొలన్ నీలా గోపాల్ రెడ్డి, డిప్యూటీ మేయర్ దన్ రాజ్ యాదవ్, కమిషనర్ రామకృష్ణ రావు, కార్పొరేటర్ రాఘవేంద్ర రావులతో కలిసి పాదయాత్ర చేశారు. ఇందులో భాగంగా రూ. 2.20 కోట్ల అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు చేశారు. బృందావన్ హిల్స్ పార్క్ స్థలాన్ని సందర్శించి, రూ. 80 లక్షల వ్యయంతో రాజధాని స్కూల్ నుండి ఆర్జికే ఎస్ టి పీ వరకు, బృందావన్ హిల్స్ పార్క్ నుండి రాజధాని స్కూల్ వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణం, జీ ఆర్ సి ప్రైడ్ నుండి ఎస్ వి ఎస్ బృందావన్ ఇండిపెండెంట్ హౌసెస్ వరకు, ప్లాట్ నెం. 5, 8 శ్రీ వెంకట సాయి బృందావన్ నుండి గ్రీన్ ఫీల్డ్స్ గేటు వరకు నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. అదే విధంగా కోటి 15 లక్షల రూపాయల వ్యయంతో హరిశ్రీ ఎవెన్యు ప్లాట్ నెం. 33 నుండి మధుర నగర్ కమాన్ వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణం, మధురానగర్ కమాన్ నుండి మున్సిపల్ పార్కింగ్ షెడ్ (స. నెం.87, 88)వరకు సీసీ రోడ్ ప్రారంభోత్సవం, రూ. 25 లక్షల వ్యయంతో క్రీడా ప్రాంగణం, ప్రశాంతి హిల్స్ పార్క్ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ డివిజన్ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులు, కావాల్సిన మౌళిక సదుపాయాలు, పెండింగ్ లో ఉన్న పనులు సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, బి.ఆర్.ఎస్. పార్టీ నాయకులు, కాలనీల సంక్షేమ సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

# నోరు అదుపులో పెట్టుకో పవన్ కల్యాణ్

- వాలంటీర్లపై పవన్ వ్యాఖ్యలు అత్యంత గర్హనీయం.. తీవ్రంగా ఖండిస్తున్నాం
- పవన్ నోరు అదుపులో పెట్టుకో.. లేకపోతే ప్రజలే చెప్పులు చూపిస్తారు
- తిరుపతి పార్లమెంట్ పార్టీ జిల్లా కార్యదర్శి దేశిరెడ్డి మధుసూదన్ రెడ్డి



ఓజిలి (ప్రశ్న న్యూస్) జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ నోరు అదుపులో పెట్టుకోవాలని, వలంటీర్లపై విషం చిమ్ముతే సహించేది లేదని వైసిపి సీనియర్ నాయకులు దేశి రెడ్డి మధుసూదన్ రెడ్డి పవన్ కళ్యాణ్ పై విరుచుకుపడ్డారు.వారాహి విజయయాత్రలో భాగంగా ఏలూరు బహిరంగ సభలో పవన్‌కల్యాణ్ వాలంటీర్లను ఉద్దేశించి చేసిన ఆరోపణపై దేశి రెడ్డి మధుసూదన్ రెడ్డి స్పందించారు. శనివారం కర్ర బల్లవోలు సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వాలంటీర్లకు అండగా నిలుస్తారని తెలిపారు.రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలను ప్రజలందరికీ చేరువ చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. సంక్షేమ పథకాలలో లబ్ధిదారుల ముఖాల్లో ఆనందంగా ఉన్నారన్నారు.రాష్ట్రంలో సచివాలయ, వాలంటీర్లు వ్యవస్థ లతో దేశం ఆంధ్రప్రదేశ్ వైపు చూసేలా సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పని చేస్తున్నారన్నారు.రాష్ట్రంలో వాలంటీర్లు వ్యవస్థను సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టి పేదల సమస్యలు పరిష్కారించా రన్నారు. కరోనా సమయంలో వాలంటీర్లు చేసిన సేవలను కొనియాడారు. పేదల కొరకు సీఎం వాలంటీర్ వ్యవస్థను తీసుకొస్తే పవన్ కళ్యాణ్ అసత్య ప్రచారాలు చేయడం తగదన్నారు. వాలంటీర్లు పై తప్పుడు ప్రచారం చేస్తున్న పవన్ కళ్యాణ్ ను చెప్పులతో కొట్టి ఊరేగించాలని మండిపడ్డారు. రానున్న ఎన్నికల్లో పవన కు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.ప్రజలే చెప్పు చూపిస్తారు:అంతే కానీ, పది మంది చప్పట్లు కొడుతున్నారని ఏది పడితే అది మాట్లాడితే.. ప్రజలు తిరగబడే పరిస్థితి వస్తుంది. వారు కూడా మీకు చెప్పు చూపించే పరిస్థితి వస్తుంది. కాబట్టి ఆ పరిస్థితి తెచ్చుకోవద్దని, నిత్య పెళ్లికొడుక్కు తెలియజేస్తున్నానని వైసిపి సీనియర్ నాయకులు దేశి రెడ్డి మధుసూదన్ రెడ్డి అన్నారు.

# పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి చేనేత పట్టు వస్త్రాలు అందజేత



జవహర్ నగర్ (ప్రశ్న న్యూస్) బోనాల పండుగ సందర్భంగా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని శ్రీ మహంకాళి అమ్మవారికి పద్మశాలి సంఘం అధ్యక్షులు పాము బుచ్చయ్య పద్మశాలి గారి ఆధ్వర్యంలో చేనేత పట్టు వస్త్రాలు అందజేశారు. బాలాజీ నగర్ లోని శ్రీ భక్త మార్కండేయ స్వామి



ఆలయం నుంచి చేనేత పట్టు వస్త్రాలతో పద్మశాలి కులస్తులు డప్పు చప్పుల్లతో ర్యాలీగా వెళ్లి అమ్మవారి ఆలయానికి చేరుకుని. ఆలయ కమిటీ ర్యాలీ గా వచ్చిన పద్మశాలీలకు ఘనంగా స్వాగతం పలికారు.మేయర్ మేకల కావ్య చేతుల మీదుగా అమ్మవారికి చేనేత పట్టు వస్త్రాలు అందజేశారు. అనంతరం పూజలు చేసారు. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ ఛైర్మెన్ రాజు గౌడ్,మరియు ఆలయ కమిటీ సభ్యులు , కార్పొరేటర్లు, పద్మశాలి సంఘం సభ్యులు సుంచు సిద్ధిరాములు, రేగొండ ముకుందం,ఎల్ల శివరాములు,రుద్ర ఆంజనేయులు, రంగుల సతీష్,రంగుల హరికృష్ణ,సీత మార్కండేయ, రేగోటి సురేష్, కందకట్ల శ్రీనివాస్, కౌకుంట్ల సత్యనారాయణ, కోమటిశాలి కృష్ణ,అర్షనపెల్లి గణేష్,కృష్ణ దాస్ బాబా,కందగట్ల శ్రీనివాస్, కుందారపు నర్సింలు,చీరుమల నర్సింలు, వీరబత్తిని నరసింహులు, పాము భాస్కర్, బొమ్మ రమేష్, కోమాకుల రాజు, సీత ఉదయ్ కుమార్,దోమ నరేందర్,డాక్టర్ రంగయ్య,బొద్దుల జయరాజ్,సమలేటి గంగాధర్,వేముల శ్రీశైలం, గజ్వేల్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# తార్నాక నారాయణ పాఠశాలలో ఘనంగా బోనాల ఉత్సవాలు



తార్నాక(ప్రశ్న న్యూస్) తార్నాక నారాయణ ఈ-టెక్నో పాఠశాలలో బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు అమ్మవారి వేషధారణ పోతురాజు వేషాదరాలతో ఎంతో గాను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఏజిఎం బాల పరమేశ్వర్ మాట్లాడుతూ పిల్లల్లో ఆధ్యాత్మికతను, భక్తి భావాన్ని పెంపొందించడానికి ఇలాంటి పండుగలు దోహదపడుతాయని తెలిపారు. పంచభూతాలను గ్రామదేవతలుగా భావించుకొని బోనాన్ని నైవేద్యంగా సమర్పించే సంప్రదాయం వెనుక దాగి ఉన్న శాస్త్రీయ విషయాల గురించి విద్యార్థులకు వివరించారు. పాఠశాల ప్రిన్సిపల్ పర్వీన్ మాట్లాడుతూతెలంగాణ అనగానే అందరికీ గుర్తుకు వచ్చేది బోనాల పండుగ అని, ఈ పండుగకు చాలా ప్రాముఖ్యత ఉన్నదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఈ చాంప్స్ విపి మేరీ, ఈ కిడ్స్ విపి అస్మా, ఏవో మహేందర్, పి ఈ టి నరేష్ పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

# ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కు 70 ఏళ్ళు

విశాఖపట్నం విశాఖ పీఎం పాలెం వద్ద ఉన్న డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అంతర్జాతీయ క్రికెట్ మైదానం వద్ద ఆంధ్ర క్రికెట్ అసో సియేషన్ ఏర్పడి నేటితో 70 సంవత్స రాలు పూర్తి చేసుకుంది. ఈ సంద ర్భంగా ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి గోపీనాథ్ రెడ్డి మాట్లాడుతూ 1953లో ప్రారంభమైన ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ 70 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ యొక్క అసోసియేషన్ సాధించిన ఘనతలను తెలియజేశారు ఆంధ్ర క్రికెట్ అసోసియే షన్ ఏర్పడిన తర్వాత నలుగురు అంతర్జాతీయ క్రికెటర్లను ఆరుగురు మహిళ అంతర్జాతీయ క్రికెటర్లు తమ అసోసియేషన్ ద్వారా వెలుగులోకి వచ్చిన వారని తెలియజేశారు. అంతేకాకుండా ఈ అసోసియేషన్ బాల బాలికలకు చిన్న వయసు నుండి క్రికెట్లో తర్ఫీదు ఇచ్చి అంతర్జాతీయ క్రీడాకారులుగా తయారు చేసేందుకు ప్రణాళిక రచించామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు, బోర్డ్ సభ్యులు స్థానిక క్రికెటర్లు పాల్గొన్నారు

# ఎంబిఏ విద్యార్థి ఆత్మహత్య

- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన

నెల్లూరు గుడ్లూరు మండలం చెంచిరెడ్డిపాలెంలో నరాల ఉదయ్ కిరణ్ రెడ్డి అనే ఎంబిఏ విద్యార్థి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గ్రామస్తుల సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.కుటుంబం ఆర్థిక ఇబ్బందుల వల్ల మనస్తాపం చెంది ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకున్నారని తెలిపారు. గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించడంతో గుడ్లూరు సిఐ సుబ్బారావు, ఎస్ఐ ప్రసాద్ రెడ్డిలు సంఘటన స్థలాన్ని చేరుకొని పరిశీలించారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# మృతదేహాలు తారుమారు

- అనకాపల్లి ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది నిర్వాకం



అనకాపల్లి అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యానికి పరాకాష్ట ఈ ఘటన. రెండు వేరువేరు మృతదేహాలు తారుమారు చేశారు సిబ్బంది. ఒకరి మృతదేహాన్ని మరొకరి బంధువులకు అప్పగిం చేశారు. ఓ మృతదేహం తీసుకెళ్లిన ఓ బాధిత కుటుంబం.. అంత్యక్రియలు కూడా నిర్వహించింది. మరో డెడ్ బాడీ కేసులో పోలీసులు వచ్చి చూసేసరికి ఆ డెడ్ బాడీ కనిపించకుండా పోయింది. దీంతో మృతదేహాలు తారు మారైనట్టు వెలుగులోకి వచ్చింది. అనకాపల్లి జిల్లా మునగపాక మండలం తోటాడకు చెందిన 55 ఏళ్ల శ్రీను. గత కొన్నేళ్లుగా కుటుంబం కి దూరంగా ఉంటున్నాడు. ఎక్కడున్నాడో ఏమయ్యాడో తెలియక కుటుంబం కూడా. శ్రీనుకు దూరంగా నే ఉంది. అయితే ఈనెల 10వ తేదీన అనకాపల్లిలో తీవ్ర అనారోగ్యానికి గురైన శ్రీనును స్థానికులు ఆసుపత్రిలో చేర్పించారు. గుర్తుతెలియని వ్యక్తిగా 108 లో ఆసుపత్రికి తరలిం చారు. అక్కడ చికిత్స పొందుతూ ఈనెల 12న మరణించాడు. బంధువులు ఎవరో తెలియక మార్చు రీలో మృతదేహాన్ని భద్రపరిచారు ఆసుపత్రి సిబ్బంది.మరోవైపు సబ్బవరంలో ఈ నెల 11న అసకప ల్లి వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. ఆ దుర్ఘటనలో ఓ గుర్తు తెలియని వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. దీంతో వీఆర్వో సమాచారంతో పోలీసులు స్వాధీనం చేసుకుని.. ఆ మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం మార్చురీ కి తీసుకెళ్లారు. ఇక అనారోగ్యంతో ప్రాణాలు కోల్పోయిన వ్యక్తిని శ్రీను గా తెలుసుని వాళ్ల బంధువులు ఆసుపత్రి వర్గాలను సంప్రదించారు. అయితే ఆ మృతదేహం మార్చురీలో ఉందని చెప్పి.. గుర్తుపట్టేందుకు పంపారు. శ్రీను ఇంటి నుంచి వెళ్ళిపోయి చాలా ఏళ్లు గడవడంతో ఓ మృతదేహాన్ని చూసి తమదేనని మార్చురీ సిబ్బందికి చెప్పారు. దీంతో మృతదేహాన్ని అప్పగించేశారు.రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన గుర్తుతెలియని వ్యక్తి పంచనామా కోసం సబ్బవరం పోలీసులు.. మార్చురీకి వెళ్లారు. దీంతో లోపల ఎంత వెతికినా మృతదేహం కనిపించలేదు. చివరికి మార్చురీ సిబ్బందిని ప్రశ్నించారు. దీంతో మార్చురీ సిబ్బంది.. ఇదేనండి ఆ డెడ్ బాడీ అని చూపారు. అది ఆ కేస్ కాదయ్యా.. అని చెప్పేసరికి అందరూ నోరెళ్ల పెట్టారు. మరి యాక్సిడెంట్ కేసులో ఉన్న డెడ్ బాడీ ఎక్కడ అని వెరిఫై చేసేసరికి.. శ్రీను కు చెందిన బంధువులకు అప్పగించిందేనని గుర్తించారు. ఆరాతీసేసరికి.. అప్పటికే మృతదేహాన్ని ఖననం చేసినట్టు తెలుసుకున్న పోలీసులకు మరో షాక్ తగిలినట్టుంది.అనంతరం విషయాన్ని ఆసుపత్రి సూపరిండెంట్ దృష్టికి తీసుకెళ్లారు పోలీసులు. అయితే జరిగిన పొరపాటును ఆలస్యంగా గుర్తించిన ఆసుపత్రి సిబ్బంది.. తలలు పట్టుకున్నారు. ఘటనపై విచారణకు ఆదేశించారు. బాధ్యులపై చర్యలు తీసుకుంటామని అన్నారు ఆసుపత్రి సూపర్డెంట్ శ్రవణ్ కుమార్. ఇది తెలుసుకున్న శ్రీను బంధువులు కూడా అవాక్కయ్యారు. మృతదేహాలు తారుమారు కావడంతో ఇక రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు పోలీసులు ఆసుపత్రి అధికారులు. ప్రొసీజర్ ప్రకారం.. మళ్లీ మృతదేహాలను అప్పగించే ఏర్పాటు చేస్తున్నారు. అయితే శివ మృతదేహం అనుకొని అతని కుటుంబ సభ్యులు ఇప్పటికే ఖననం చేసిన.. యాక్సిడెంట్ కేసు డెడ్ బాడీని స్వాధీనం చేసుకునేందుకు సిద్ధమయ్యారు.వాస్తవానికి ఏవైనా మృతదేహాలు మార్చురీ వరకు తీసుకొస్తే.. వాటిని జాగ్రత్తగా భద్రపరచాల్సి ఉంటుంది. మృతదేహాలకు ప్రత్యేకంగా ట్యాగ్ కూడా వేస్తారు. కానీ ఈ రెండు మృతదేహాలకు కూడా కనీసం గుర్తింపు ఆనవాళ్లు కూడా పెట్టలేదు. ఎంతలా అంటే.. బంధువులు వచ్చి ఆ మృతదేహం తమదే అని చెప్పేసరికి చెక్ చేసుకోకుండా.. ముందు వెనుక ఆలోచించకుండా సంతకాలు తీసుకుని ఇచ్చేశారు. బంధువులు గుర్తుపట్టినప్పటికీ.. ఆసుపత్రి సిబ్బంది గాని పోలీసులు గాని ఒకటికి రెండు మూడు సార్లు చెక్ చేసుకుని.. నిర్ధారించుకున్న తర్వాతే డెడ్ బాడీలను అప్పగించాలి. కానీ ఇక్కడ అలా జరగలేదు. మార్చురీ పర్యవేక్షక అధికారి కూడా కనీసం అటువైపు కన్నెత్తైనా చూడలేదు. మరి ఈ ఘటనలో ఎవరి నిర్లక్ష్యం ఎంత అనేదానిపై విచారణ జరగాల్సి ఉంది.

# పవన్ పై మంత్రి అమర్ సెటైర్లు

విశాఖపట్నం రెండో దశ వారాహి విజయ యాత్రలో పవన్ కళ్యాణ్ చేస్తున్న వ్యాఖ్యలు ఏపీలో సంచలనం సృష్టిస్తున్నాయి.యాత్రలో భాగంగా మొదటి బహిరంగ సభ ఏలూరులో వాలంటీర్లను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు.మహిళా అక్రమ రవాణాకు పాల్పడుతున్నారని వ్యాఖ్యలు చేయడం పెను దుమారం రేపింది.రాష్ట్రవ్యాప్తంగా వాలంటీర్లపై పవన్ చేసిన వ్యాఖ్యలకు తీవ్ర నిరసనలు వెల్లువెత్తాయి.పరిస్థితి ఇలా ఉంటే వాలంటీర్ల పై పవన్ చేసిన వ్యాఖ్యలను మంత్రి గుడివాడ అమర్నాథ్ ఖండించారు.దమ్ముంటే వచ్చే ఎన్నికలలో జనసేన మేనిఫెస్టోలో వాలంటీర్ల వ్యవస్థను రద్దు చేస్తామని హామీ ఇవ్వగలరా అని ప్రశ్నించారు.ప్రజలకు బహిరంగంగా వాలంటీర్ల రద్దు గురించి చెప్పగలరా అని నిలదీశారు.కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి వాలంటీర్లు సేవ చేశారని,పెళ్లిళ్లు చేసుకోవడంలో పవన్ కళ్యాణ్ విప్లవం సృష్టించాడని.ఈ విప్లవాన్ని ప్రజలపై రుద్దుతున్నాడు అంటూ మంత్రి అమర్నాథ్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

# వైసీపీ హయాంలో ఇక రాజధాని లేనట్లేనా?



అమరావతి : 2014లో తెలంగాణ విడిపోయిన తర్వాత నవ్యాంధ్ర ప్రదేశ్‌కు ఇప్పటివరకు రాజధాని లేకపోవడం నిజంగా విచారకరం అనే చెప్పాలి. 2014 ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అప్పటి సీఎం చంద్రబాబు అన్ని విధాలుగా ఆలోచించి అన్ని ప్రాంతాల వారికి సమదూరంలో ఉండేలా విజయవాడ-గుంటూరు మధ్యలో అమరావతిని రాజధానిగా ప్రకటించారు. అమరావతికి అప్పటి ప్రధాన ప్రతిపక్షం వైసీపీకి కూడా మద్దతు పలికింది. ఆ సమయంలో మూడు పంటలు పండే భూములను రాజధానికి ఇచ్చేందుకు తొలుత రైతులు ఒప్పుకోకపోయినా చంద్రబాబు రాష్ట్ర భవిష్యత్ గురించి వివరించారు. ఆ విధంగా వారిని ఒప్పించి భూసేకరణ చేపట్టారు. సింగపూర్ తరహాలో అమరావతిని తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందించారు. ఈ మేరకు నిపుణులతో చర్చించి నిధులు సేకరించి రాజధానిలో పెద్ద ఎత్తున కట్టడాలకు ప్లాన్ చేశారు.అయితే 2019 ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజధాని విషయంలో యూ టర్న్ తీసుకుంది. ఏపీకి మూడు రాజధానులు అని చెప్తూనే పాలన రాజధానిగా విశాఖను తీర్చిదిద్దేందుకు ప్రయత్నాలు చేపట్టింది. అయితే అప్పటికే అమరావతికి భూములు ఇచ్చిన రైతులు వైసీపీ సర్కారుపై తిరగబడ్డారు. కోర్టులో కేసులు వేశారు. అమరావతినే రాజధానిగా అమలు చేయాలంటూ మహాపాదయాత్ర కూడా చేపట్టారు. ఈ నేపథ్యంలో మూడు రాజధానుల వివాదం ఏపీ హైకోర్టుతో పాటు సుప్రీంకోర్టుకు కూడా చేరింది. రాజధానిపై వైసీపీ వైఖరిని హైకోర్టు తప్పుబట్టింది. వైసీపీ సర్కారు ఆదేశాలపై స్టే విధించింది. దీంతో హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో వైసీపీ పిటిషన్ దాఖలు చేసింది.ఇటీవల వైసీపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు వాద, ప్రతివాదనలను పరిగణనలోకి తీసుకుంది. ఈ కేసులో తదుపరి విచారణను డిసెంబరుకు వాయిదా వేసింది. అయితే గత రెండేళ్లుగా విశాఖ నుంచి పాలనను ప్రారంభిస్తామని వైసీపీ చెప్తూనే వచ్చింది. కానీ కోర్టులో కేసులు నడుస్తుండటంతో వైసీపీ కూడా విశాఖ నుంచి పాలన అందించే విషయాన్ని వాయిదాలు వేస్తూ వస్తోంది. ఈ ఏడాది దసరా నుంచి విశాఖ నుంచి సీఎం జగన్ పాలన ప్రారంభిస్తారని ఇటీవల వైసీపీ నేతలు ప్రకటించారు. అయితే ప్రస్తుతం సుప్రీంకోర్టు రాజధాని విచారణను డిసెంబర్ వరకు వాయిదా వేయడంతో మరోసారి వైసీపీకి చుక్కెదురైందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. పండగ వచ్చిన ప్రతిసారి రాజధాని విషయంపై వైసీపీ సర్కారు మాయమాటలను చెప్తుందని ప్రజలు భావిస్తున్నారు.కాగా ముందస్తు ఎన్నికలకు వైసీపీ ప్రభుత్వం ప్లాన్ చేస్తున్న నేపథ్యంలో ప్రస్తుత వైసీపీ హయాంలో రాజధాని లేనట్లేనని పలువురు విశ్లేషిస్తున్నారు. ఒకవేళ డిసెంబరు నాటికి సుప్రీంకోర్టు తీర్పు వెల్లడించినా అప్పటికప్పుడు రాజధాని నుంచి పాలన ప్రారంభించడం సులువైన విషయం కాదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. అసలు సుప్రీంకోర్టు తీర్పు ఎన్నికల ముందు వస్తుందా? రాదా? అన్న విషయం ప్రస్తుతం రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది. ఇప్పటికే కోస్తా జిల్లాల్లో రాజధాని విషయంలో ప్రజల్లో ప్రభుత్వం వ్యతిరేకత తీవ్రస్థాయిలో ఉంది. అటు ఉత్తరాంధ్ర, రాయలసీమల్లోనూ వైసీపీకి అనుకూల పరిస్థితి కనిపించడం లేదు. ఆ పార్టీ కావాలనే ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రయత్నిస్తోందని సోషల్ మీడియాలో చర్చ నడుస్తోంది. మొత్తంగా చూస్తే రాజధాని విషయంలో వైసీపీ సుడిగండంలో చిక్కుకుందని రాజకీయ విశ్లేషకులు కామెంట్స్ చేస్తున్నారు.

# తెలంగాణ బీజేపీలో రోజురోజుకూ పెరిగిపోతున్న అసంతృప్తుల సంఖ్య



హైదరాబాద్ : తెలంగాణ బీజేపీలో పెరిగిపోతున్న అసంతృప్తుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. ఒక్కొక్కరుగా ఉద్యమకారులు అసంతృప్తికి గురవుతున్నారు. మొన్న చంద్రశేఖర్.. నిన్న రవీంద్రనాయక్.. నేడు జిట్టా బాలకృష్ణారెడ్డి బీజేపీ నాయకత్వంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ కు మేలు చేసేలా బీజేపీ వ్యవహారం ఉందని జిట్టా ఆరోపిస్తున్నారు. బీఆర్ఎస్‌తో స్నేహంపై ప్రజలకు క్లారిటీ ఇవ్వకుంటే బీజేపీ పతనం ఖాయమని జిట్టా చెబుతున్నారు. ఎంపీ సీట్లే బీజేపీకి ముఖ్యమని.. అసెంబ్లీ ఎన్నికలను బీజేపీ హైకమాండ్ లైట్ తీసుకుంటోందని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్నప్పటికీ.. ఎందుకు సన్నద్ధం కావటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర పార్టీకి నూతన నాయకత్వం వచ్చినప్పటికీ క్యాడర్‌లో నమ్మకం కుదరటం లేదని తెలుస్తోంది. జిల్లాల్లో బీజేపీ నాయకులు పనిచేసుకొనే వాతావరణం పార్టీలో లేదని అంటున్నారు. తెలంగాణ బీజేపీని వీడే యోచనలో జిట్టాతో పాటు మరికొందరు నేతలు ఉన్నట్టు తెలుస్తోంది.

# విద్య రంగానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం



ఆదోని రాష్ట్ర ప్రభుత్వం విద్య రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, గత మూడు సంవత్సరాల్లో విద్య రంగంపై 35 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేపట్టారని అలాగే దేశంలో ఎక్కడ లేని విధంగా నాడు-నేడు కింద ప్రభుత్వ పాఠశాలల రూపు రేఖలు మార్చిన ఘనత మన రాష్ట్ర ప్రభుత్వానికే సొంతం అని ఆంధ్రప్రదేశ్ విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ పేర్కొన్నారు. ×శనివారం ఆదోని పట్టణంలోని లేబర్ కాలనీ ఆర్ .ఆర్ ఉన్నత పాఠశాలను, క్రాంతి నగర్ లోని సంతన్నపేట ప్రైమరీ స్కూల్ ను, ఎస్కేడి కాలనీలోని బాలికల కళాశాలను ఆంధ్రప్రదేశ్ విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు పుస్తకాలలో ఉన్న పాఠ్యనీశాలను నిర్దేశిత సమయంలో చెప్తున్నార, విద్యార్థులకు క్లాస్ వర్క్ ఏ విధంగా చేయిస్తున్నారని పరిశీలించడం జరిగిందని, ఉపాధ్యాయులు చెప్తున్న పాఠాలను విద్యార్థులు క్లాస్ వర్క్ లో రాయడం లేదని, విద్యార్థులు క్లాస్ వర్క్ వ్రాసే బాధ్యత ఉపాధ్యాయుల మీద ఉంటుందని ఉపాధ్యాయులు వారి బాధ్యతను సక్రమంగా నిర్వహించలేదని వారి యొక్క పని తీరు పట్ల ఆంధ్రప్రదేశ్ విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ అసహనం వ్యక్తం చేశారు.. ఉపాధ్యాయులు అందరూ నిర్దేశిత సమయంలో పాఠాలను విద్యార్థులకు బోధించాలని అదే విధంగా మీరు చెప్పిన పాఠాలను విద్యార్థులు వారి క్లాస్ వర్క్ లో వ్రాసే విధంగా చూడాలని వారు ఎదైనా తప్పులు వ్రాస్తే వాటిని కరెక్షన్స్ చేసి విద్యార్థులకు మరల వాటి గురించి వివరించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. .. విద్యకు సంబంధించి 6 నుండి 10 వ తరగతి అనేది విద్యకు ఒక పునాది రాయి లాంటిదని ఉపాధ్యాయులు విద్యార్థులను మన ఇంట్లో ఉండే పిల్లల లాగ భావించి వారి యొక్క విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. అనంతరం ఎస్ కే డి కాలనీలోని ప్రభుత్వ బాలికల కళాశాలను తనిఖీ చేయగా ప్రతి తరగతి గదులను అలాగే నాడు నేడు ద్వారా అదనపు గదులు నిర్మాణం అవుతున్న వాటిని పరిశీలించారు ఇందులో భాగంగా ముందుగా విద్యార్థులకు బెంచెస్ ఏర్పాటు చేయాలని ప్రిన్సిపాల్ కు సూచించారు. టాయిలెట్స్ పరిశీలించగా, నీళ్లు లేకపోవడంతో అసహనం వ్యక్తం చేశారు నాడు నేడు ద్వారా మంజూరైన నిధులను ముందుగా విద్యార్థులకు అవసరమైన బెంచెస్, మరియు టాయిలెట్స్ కు అవసరమైన ప్లంబింగ్ నీటి సదుపాయం ఏర్పాటు చేయాలని ప్రిన్సిపాల్ కు ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలను నిరంతరం పర్యవేక్షణ చేయాలని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ఆదేశించారు. ×పట్టణంలోని వెంకన్న బావి కాలనీలో వాలంటీర్, ఎడ్యుకేషన్ అసిస్టెంట్ ద్వారా జరుగుతున్న స్థూల నమోదు నిష్పత్తి సర్వేను తనిఖీ చేశారు. యొక్క సర్వే ద్వారా వాలంటీర్ పరిధిలో ఉండే ఇంటిలో ప్రతి ఒక్క విద్యార్థి విద్యాభ్యాసం సంబంధించిన సర్వేను ఉఇఖీ యాప్ లో నమోదు చేయాలి ఎవరైనా విద్యార్థి డ్రాప్ అవుట్ విద్యార్థిగా ఉంటే వారిని ఆ విద్యార్థిని కలిసి ఎందుకు పాఠశాలలకు రావడం లేదు వివరాలు తెలుసుకొని చదువు యొక్క ప్రాధాన్యతను ఆ విద్యార్థికి తెలియజేసి తిరిగి పాఠశాలలో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. డ్రాప్ అవుట్ విద్యార్థులకు మరియు ఫెయిల్ అయిన విద్యార్థులకు కూడా రీ అడ్మిషన్ ఇవ్వడం జరుగుతుందని మరియు ప్రభుత్వం అందిస్తున్న అమ్మఒడి విద్యా దీవెన పథకాలకు కూడా అర్హత ఉంటుందని విద్యార్థులకు తెలియజేసి వారిని బడికి పంపించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు ×పాల్గొన్న ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ,జేడీ వెంకటకృష్ణ రెడ్డి, డిఇఓ రంగా రెడ్డి, బాలికల జిసిడీఓ సునీత, పిఓ ఎస్ ఎస్ ఈ (సర్వ శిక్ష అభియాన్ )ప్రాజెక్టు అధికారి వేణుగోపాల్, ఏ. డి. శామ్యూల్ పాల్ ,ఎంఈఓ శివరాములు, తదితరులు పాల్గొన్నారు

### మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ లాంచ్ చేసిన పోత్నాక్ శ్రవణ్ కుమార్ ఎంటర్ టైన్ మెంట్స్

# 'నా.. నీ ప్రేమ కథ' ట్రైలర్



అముద శ్రీనివాస్ కథానాయకుడిగా స్వీయ దర్శకత్వంలో రూపొందించిన చిత్రం 'నా.. నీ ప్రేమ కథ'. కారుణ్య చౌదరి కథానాయిక. పోత్నాక్ శ్రవణ్ కుమార్ ఎంటర్ టైన్ మెంట్స్ పతాకంపై పోత్నాక్ శ్రవణ్ కుమార్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇటివలే విడుదలైన ఈ చిత్రం టీజర్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా తెలంగాణ సినిమాటోగ్రఫీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ 'నా.. నీ ప్రేమ కథ' ట్రైలర్ ని లాంచ్ చేశారు.ఈ సందర్భంగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ... ట్రైలర్ అద్భుతంగా ఉంది. హీరోగా దర్శకునిగా అముద శ్రీనివాస్ మంచి ప్రతిభను కనబరిచారు. ఈ ట్రైలర్ చూస్తుంటే సినిమా ఖచ్చితంగా పెద్ద విజయం సాధిస్తుందని నమ్మకముంది. నటీనటులు అంతా మంచి ప్రతిభ కనబరిచారు. ఈ చిత్రం నిర్మాత పోత్నాక్ శ్రవణ్ మంచి లాభాలు రావాలి. హీరో దర్శకుడు అముద శ్రీనివాస్ కి మంచి అవకాశాలు అందుకోవాలి. చిత్ర యూనిట్ అందరికీ శుభాభినందనాలు' తెలిపారు. ఈ చిత్రానికి ఎంఎస్ కిరణ్ కుమార్ కెమరామెన్ గా పని చేస్తున్నారు. ఎంఎల్ పి రాజా సంగీతం సమకూరుస్తుండగా చిన్నా నేపథ్య సంగీతం అందిసస్తున్నారు. నందమూరి హరి ఎడిటర్ గా పని చేస్తున్నారు.నటీనటులు : అముద శ్రీనివాస్. కారుణ్య చౌదరి, రమ్య, అజయ్ ఘోష్, షఫీ, అన్నపూర్ణమ్మ, ఫిష్ వెంకట్ జబర్ దస్త్ ఫణి, నాగిరెడ్డి. బస్ స్టాప్ కోటేశ్వర రావు, మాధవి, వేములూరి రాజశేఖర్, హరి తదితరులు

## 'హిడింబ' సీట్ ఎడ్జ్ థ్రిల్లర్. చాలా ఛాలెంజింగ్ రోల్ చేశాను: హీరోయిన్ నందితా శ్వేత



యంగ్ అండ్ ప్రామిసింగ్ హీరో అశ్విన్ బాబు కథానాయకుడిగా అనీల్ కన్నెగంటి దర్శకత్వంలో శ్రీ విఘ్నేష్ కార్తీక్ సినిమాస్ (ఎస్వీకే సినిమాస్) బ్యానర్ పై గంగపట్నం శ్రీధర్ నిర్మిస్తున్న హై-వోల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్ 'హిడింబ'. నందితా శ్వేత కథానాయికగా నటిస్తోంది. ఎకే ఎంటర్‌టైన్‌మెంట్స్ అనిల్ సుంకర ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ చిత్రం థియేట్రికల్ ట్రైలర్, పాటలకు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. జూలై 20న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు వస్తున్న నేపథ్యంలో హీరోయిన్ నందితా శ్వేత విలేకరుల సమావేశంలో చిత్ర విశేషాలని పంచుకున్నారు.'హిడింబ'ప్రాజెక్ట్ లోకి ఎలా వచ్చారు ? ఇందులో మిమ్మల్ని ఆకర్షించిన అంశాలు ఏమిటి ?డైరెక్టర్ అనీల్ గారు కథ చాలా ఇంట్రస్టింగా అనిపించింది. ఇది వరకు నేను కొన్ని థ్రిల్లర్స్ చేశాను. కానీ ఇది చాలా డిఫరెంట్. ఇందులో పోలీస్ రోల్ లో కనిపిస్తా. ఇది వరకే ఓ తమిళ్ సినిమాలో పోలీస్ రోల్ చేశాను. పోలీస్ రోల్ చేయాలంటే ఫిట్నెస్ వుండాలి. మొదటిసారి యూనిఫామ్ వేసుకున్నపుడు నాకు ఎలా వుంటుందో అనే సంకోచం, సిగ్గు వుండింది. ఐతే 'హిడింబ' లుక్ టెస్ట్ చేసినప్పుడు ఫుల్ కాన్ఫిడెన్స్ వుంది. హిడింబ చాలా యూనిక్ డిఫరెంట్ థ్రిల్లర్. ఇందులో నాది హీరోకి ఈక్వెల్ గా వుండే చాలా బలమైన పాత్ర. నేచురల్ గా వుండే చాలా సీరియస్ క్యారెక్టర్. సినిమా విషయంలో చాలా పాజిటివ్ వైబ్ వుంది. 'ఎక్కడికి పోతావు చిన్నవాడా' సినిమా చేసినప్పుడు ఎలాంటి వైబ్ ఉండేదో అలాంటి వైబ్ వుంది. ఎక్కడికి పోతావు చిన్నవాడా లానే హిడింబ కూడా సూపర్ హిట్ అవుతుందనే నమ్మకం వుంది.

**ఈ పాత్ర కోసం ఎలాంటి కసరత్తులు చేశారు** ? మెంటల్ గా ఫిజికల్ గా ఇది సవాల్ తో కూడిన పాత్ర. నిజానికి నాది స్మైలీ ఫేస్, ఇందులో ఎక్కడ కూడా ఇలాంటి ఎక్స్ ప్రెషన్ చూడరు. ఇందులో హీరోకి నేను సీనియర్. నాపాత్రలో కమాండింగ్ వుంటుంది. నా ఆర్డర్స్ ని డిపార్ట్మెంట్ ఫాలో అవుతుంది. ఇంత స్ట్రాంగ్ రోల్ చేసినప్పుడు బాడీ లాంగ్వేజ్, డైలాగ్స్ లో చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. అలాగే దర్శకుడు ఐపీసి సెక్షన్స్ గురించి కొన్ని డైలాగ్స్ రాశారు. వీటన్నిటిని దృష్టి పెట్టుకొని ఆ పాత్ర చేయడం ఛాలెంజింగ్ అనిపించింది. ఐతే దర్శకుడు అనిల్ గారి సూచనలు సలహాలతో ఈ పాత్రని చేయడం సులువయింది. ఈ సినిమా కోసం స్పెషల్ గా వర్క్ అవుట్స్ చేశాను.హిడింబ ట్రైలర్ చూస్తుంటే పాత్రలు, నేపథ్యం కొత్తగా వుంది. దిని ఇంపాక్ట్ ఎలా వుంటుంది హిడింబ ఫిల్మ్ మేకింగ్ పరంగా చాలా క్యాలిటీగా వుంటుంది. చాలా డిఫరెంట్ లోకేషన్స్ లో షూట్ చేశాం. నిర్మాతలు ఎక్కడా రాజీపడకుండా నిర్మించారు. ఈ చిత్రానికి దర్శకుడు అనిల్ గారు చేసిన పని తీరు నన్ను ఎంతగానో ఆకట్టుకుంది. 'హిడింబ' సీట్ ఎడ్జ్ థ్రిల్లర్. ఖచ్చితంగా ఈ చిత్రాన్ని ప్రేక్షకులు థియేటర్ లో ఎంజాయ్ చేస్తారు. ఈ చిత్రానికి హిడింబ అనే టైటిల్ పెట్టడానికి కారణం ఇది సస్పెన్స్. దీని గురించి ఎక్కువ రివిల్ చేయకూడదు. హిడింబ అనే పేరు ఎందుకుపెట్టామో సినిమా చుసిన తర్వాత మీకే అర్ధమైపోతుంది.అశ్విన్ తో వర్క్ చేయడం ఎలా అనిపించిది అశ్విన్ చాలా హార్డ్ వర్క్ చేస్తారు. ఆ కష్టం ట్రైలర్ లో మీకు కనిపించింది. ఇందులో మా మధ్య చాలా కాంబినేషన్ సీన్లు వుంటాయి. తనతో వర్క్ చేయడం మంచి అనుభవం.హిడింబకి సీక్వెల్ ఉంటుందా అది దర్శకుడు చెప్పాలి. నేనైతే యూనిఫామ్ కూడా దాచి పెట్టుకున్నాను.(నవ్వుతూ)మీకు డ్రీమ్ రోల్స్ ఉన్నాయా లేదండీ. అసలు సినిమా పరిశ్రమలోకి వచ్చి ఇన్ని పాత్రలు చేస్తానని అనుకోలేదు. ఇలాంటి పాత్రలే చేయాలనీ ప్రత్యేకంగా ఏమీ అనుకోలేదు, ఆశించలేదు. ఈ ప్రయాణంలో నాకు వచ్చిన పాత్రకు ఎంత న్యాయం చేయగలననే దానిపైనే ద్రుష్టి పెట్టాను. 'హిడింబ'తో స్టార్ డమ్ వస్తుందనే నమ్మకం వుంది.ప్రస్తుతం చేస్తున్న చిత్రాలు గురించి అజయ్ భూపతిగారి 'మంగళవారం' సినిమా చేస్తున్నా. అలాగే తమిళ్ లో మూడు చిత్రాలు, తెలుగులో మరో రెండు చిత్రాలు చేస్తున్నా.

## తమన్నాని పిచ్చిగా ప్రేమిస్తున్నా :



టాలీవుడ్ మిల్కీ బ్యూటీ తమన్నా , బాలీవుడ్ నటుడు విజయ్ వర్మ డేటింగ్‌లో ఉన్నారంటూ గత కొన్ని రోజులుగా వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. దీనిపై ఈ జంట ఇటీవలే క్లారిటీ ఇచ్చింది. 'లస్ట్ స్టోరీస్ 2' ప్రమోషన్స్ లో భాగంగా వీరిద్దరూ తమ మధ్య ఉన్న బంధం గురించి వెల్లడించారు. తామిద్దరం రిలేషన్ లో ఉన్నట్లు తెలిపారు.కాగా, తాజాగా మరోసారి తమన్నాతో బంధంపై విజయ్ వర్మ స్పందించారు. 'తమన్నాతో చాలా సంతోషంగా ఉన్నాను. తనను పిచ్చిగా ప్రేమిస్తున్నాను. తను నా లైఫ్ లో అడుగుపెట్టాక విలన్ దశ ముగిసిపోయింది. ఇప్పుడు రొమాంటింక్ దశ మొదలైంది' అంటూ చెప్పుకొచ్చారు. విజయ్ వర్మతో తనకున్న బంధం గురించి తమన్నా ఇటీవలే పెదవి విప్పిన విషయం తెలిసిందే. 'లస్ స్టోరీస్ 2' (%ూబర్ ూశీతీఱవం% 2) సెట్స్ లో తమ ప్రేమ కథ మొదలైనట్లు వెల్లడించింది. ఈ చిత్రంలో తొలిసారి స్క్రీన్ షేర్ చేసుకున్న ఈ జంట మధ్య పరిచయం ఏర్పడి.. అదికాస్తా ప్రేమగా మారినట్లు తెలిపింది.

## ఆకట్టుకుంటున్న డిటెక్టివ్ కార్తీక్ ట్రైలర్, ఈ నెల 21న సినిమా విడుదల



మిస్టర్ అండ్ మిస్, ఓ స్త్రీ రేపు రా, మహానటులు వంటి చిత్రాలతో దర్శకుడిగా పేరు తెచ్చుకున్న అశోక్ రెడ్డి తాటిపర్తి రీడింగ్ ల్యాంప్ క్రియేషన్స్ పై నిర్మాతగా చేస్తున్న కొత్త సినిమా డిటెక్టివ్ కార్తీక్. ఈ చిత్రానికి వెంకట్ నరేంద్ర దర్శకత్వం వహిస్తున్నారు. రజత్ రాఘవ్, గోల్డీ నిస్సీ, శ్రుతి మోల్, అనుష నూతల, మ్యాడీ, అభిలాష్ బండారి మరియు యేషో భరత్ రెడ్డి ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. మర్డర్ మిస్టరీ నేపథ్యంతో తెరకెక్కిన ఈ సినిమా ఈ నెల 21న విడుదలకు సిద్ధమవుతోంది. తాజాగా చిత్ర ట్రైలర్ ను రిలీజ్ చేశారు.డిటెక్టివ్ కార్తీక్ ట్రైలర్ ఎలా ఉందో చూస్తే...పదో తరగతి చదువుతున్న ఒక అమ్మాయి హత్యకు గురవుతుంది. ఆ అమ్మాయి కేసు ఇన్వెస్టిగేట్ చేస్తున్న సంధ్య అనే యువతి కూడా మిస్సింగ్ అవుతుంది. సంధ్యను ప్రేమిస్తున్న అబ్బాయి కార్తీక్ ఆమె మిస్సింగ్ కేసుతో పాటు పాటు స్కూల్ స్టూడెంట్ మర్డర్ కేసును కూడా ఛేదించాలని చూస్తాడు. కానీ అతని ఇన్వెస్టిగేషన్ లో ఎన్నో డౌట్స్, హర్డిల్స్ ఎదురవుతాయి. ఎన్ని కోణాల్లో చూసినా క్లూస్ దొరకవు. ఇంత క్లిష్టమైన కేసును హీరో ఎలా సాల్వ్ చేసేందుకు ఎలాంటి ప్రయత్నాలు చేశాడు అనే అంశాలతో ట్రైలర్ ఆసక్తికరంగా సాగింది. స్మాల్ బడ్జెట్ లో కూడా టెక్నిక్ ఉంటే మేకింగ్ లో మంచి క్వాలిటీ తీసుకురావచ్చని ఈ చిత్ర ట్రైలర్ చూపించింది.ఈ చిత్రానికి - సినిమాటోగ్రఫీ - సిద్ధం నరేష్, ఎడిటింగ్ - కార్తిక్ కట్స్, సంగీతం - మార్కస్ ఎం, ఆర్ట్ డైరెక్టర్ : హేమంత్ కుమార్ జి, కో ప్రొడ్యూసర్ - పార్ధు రెడ్డి, ప్రొడ్యూసర్ - అశోక్ రెడ్డి తాటిపర్తి, పీఆర్వో - జీఎస్కే మీడియా, రచన దర్శకత్వం - వెంకట్ నరేంద్ర.

### నాయకుడు సినిమాలో నటించడంపై

## కీర్తి సురేశ రియాక్షన్ ఇదీ



"నాయకుడు' చిత్రం తమిళంలో 'మామన్నన్' పేరుతో విడుదలై గొప్ప విజయం సాధించింది. ఈ చిత్రంలో ఓ కామన్ ఎమోషన్ వుంది. ఆ ఎమోషన్ తెలుగు ప్రేక్షకులకు కూడా కనెక్ట్ కావడం గొప్ప ఆనందాన్నిచ్చింది' అన్నారు కథానాయిక కీర్తిసురేష్. ఆమె తమిళంలో నటించిన చిత్రం 'మామన్నన్' ఇటీవల 'నాయకుడు' పేరుతో తెలుగులో విడుదలైంది.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 'మారి సెల్వరాజ్ గారి దర్శకత్వంలో పనిచేయాలని ప్రతి హీరోయిన్‌కు వుంటుంది. ఆయన కథలో హీరోయిన్ పాత్రలకు చాలా ప్రాముఖ్యత వుంటుంది. ఈ చిత్రంలో నాది సింపుల్ అండ్ స్ట్రాంగ్ క్యారెక్టర్. షూటింగ్‌కు గంట ముందు నాకు లుక్ టెస్ట్ చేసి ఫైనల్ చేశారు. ఈ చిత్ర కథ చెప్పినప్పుడు కూడా చాలా ఎక్సయిటింగ్‌గా అనిపించింది. ఆయన చెప్పిన దాని కంటే నాలుగు రెట్లు బెటర్‌గా సినిమా తీశారు. రెహమాన్ అందించిన సంగీతం ఈ చిత్రానికి మరో ప్రత్యేక ఆకర్షణ. ఉదయ్‌నిధి స్టాలిన్‌తో పనిచేయడం చాలా సరదాగా వుంటుంది' అన్నారు.

## బ్రో మూవీ సెకండ్ సింగిల్ రిలీజ్



ప్రస్తుతం మెగా ఫ్యాన్స్ అంతా బ్రో మత్తులో మునిగిపోయారు. మరో పదమూడు రోజుల్లో రిలీజ్ కాబోతున్న ఈ సినిమాపై అభిమానుల్లో తిరుగులేని అంచనాలు నెలకొన్నాయి. పైగా మామఅల్లుళ్లు ఒకే సారి వెండితెరపై కనిపించనుండటంతో వీర లెవల్లో హైప్ ఏర్పడింది. పి. సముద్రఖని దర్శకత్వం వహించిన ఈ సినిమా తమిళంలో సూపర్ హిట్టయిన వినోదయ సిత్తం సినిమాకు రీమేక్‌గా తెరకెక్కుతుంది. ఫాంటసీ డ్రామా నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమా సెప్టెంబర్ 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ క్రమంలో మేకర్స్ బ్యాక్ టు బ్యాక్ ప్రమోషన్‌లతో బిజీగా గడిపేస్తున్నారు.

తాజాగా మేకర్స్ ఈ సినిమా సెకండ్ సింగిల్‌ను రిలీజ్ చేశారు.జానవులే నెరజానవులే అంటూ సాగే మెలోడియస్ సాంగ్‌ను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. సాయిధరమ్, కేతికలు డ్యూయెట్ అదిరిపోయింది. థమన్ స్టైల్ ఆఫ్ ట్యూన్‌కు కాసర్ల శ్యామ్ సాహిత్యం ఫుల్ క్యాచీగా ఉంది. ఈ పాటను స్వయంగా థమన్ ఆలపించడం విశేషం. ఇప్పటికే రిలీజైన మై డియర్ మార్కొండేయ ఇన్‌స్టాంట్‌గా ఎక్కేసింది. త్రివిక్రమ్ స్క్రీన్‌ప్లే అందిస్తున్న ఈ సినిమాను పీపుల మీడియా బ్యానర్‌పై వివేక్ కూచిబోట్ల నిర్మిస్తున్నాడు.

ప్రజాప్రశ్న

హైదరాబాద్, ఆదివారం 16, జూలై 2023

# మట్టి పట్టు కోట్లు కొల్లగొట్టు



**లక్షల రూపాయలు దోచేస్తున్న అధికారపార్టీ నేతలు**

**- ఓజిలి మండలంలోవిచ్చలవిడిగా మట్టి తవ్వకాలు**

**- పట్టించుకోని రెవెన్యూ మైనింగ్ అధికారులు**

**ఓజిలి (ప్రశ్న న్యూస్ )** వైసీపీ పాలనలో మాకు అడ్డేముంది అన్నట్లు.. మట్టి మాఫియా చెలరేగిపోతోంది. పరిమిషన్ గోరంత తవ్వకాలు కొండంత తాత్కాలిక అనుమతులు తీసుకుని. కోట్ల రూపాయలు విలువచేసే ఎర్ర బంగారాన్నిఇష్టానుసారంగా తవ్వేస్తున్నారు. కొండలు, గుట్టల్నీ కొల్లగొడుతున్న అక్రమార్కులు.. పొలాలను కూడా గుల్లచేస్తున్నారు. ఓజిలి మండలంలో దాదాపు అన్ని గ్రామాల్లో ఎర్రమట్టి తవ్వేస్తూ కోట్లు కొల్లగొడుతున్నారు.ఓజిలి మండలంలోని దాదాపు అన్ని గ్రామాల్లో లో మట్టి మాఫియా బరితెగించింది. అధికార పార్టీ అండతో అక్రమార్కులు ఎలాంటి అనుమతులూ తీసుకోకుండా పగలు,రాత్రి సమయాల్లో జోరుగా మట్టి తవ్వకాలు సాగిస్తున్నారు. ఇప్పటికే కోట్లు విలువ చేసే విలువైన మట్టిని తవ్వేశారు. ఈ తతంగం అధికారులకు తెలిసే జరుగుతోందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఓజిలి మండలం లో నిబంధనల ప్రకారం రెవెన్యూ, మైనింగ్ అధికారుల నుంచి అనుమతి తీసుకుని వే బిల్లులతో మట్టి తవ్వకాలు చేపట్టాలి. కానీ ఎలాంటి అనుమతీ తీసుకోకుండా ఇక్కడ మట్టి తవ్వకాలు చేపట్టారు. కింద నుంచి పైస్థాయి వరకు భారీగా ముడుపులు చెల్లించామని, ఇక్కడకు ఎవ్వరు రారని మట్టి మాఫియా బహిరంగంగా ప్రచారం చేయటం గమనార్హం.అక్రమార్కుల దెబ్బకు ప్రభుత్వ భూములు, చెరువులు,విలవిల్లాడుతోంది. మట్టికీ ఎలాంటి అనుమతులు లేకుండా కొంతమంది అధికారపార్టీ పెద్దలు జేసీబీలతో ట్రాక్టర్లకు ఎత్తి ఫ్యాక్టరీలకు తరలిస్తున్నారు.

నీటిపారుదల శాఖ అధికారులకు తెలిసినా ఆవైపు కన్నెత్తి చూడటంలేదు. అధికారం అండ ఉండటంతో నిస్సిగ్గుగా వ్యవవహరిస్తున్నారు. అధికారులు ఇకనైనా కళ్ళు తెరిచి ఈ అక్రమ తమకాలపై ఉక్కుపాలని మండల ప్రజల కోరుతున్నారు. కలెక్టర్ ఉన్నతాధికారులు స్పందించి వీటిపై ఉక్కు పాదం మోపాలనిమండల ప్రజలు కోరుతున్నారు.

# ఆర్ ఎల్ ఆర్ జాగ్రత్త బాగోదు

**- ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు**

**- నియోజకవర్గంలో ఆర్ ఎల్ ఆర్ ను తరిమి కొడతాం : బి ఆర్ ఎస్ నాయకులు**

**- సమస్య ఒక్కటైనా చూపించగలవా ఆర్ ఎల్ ఆర్**




**కాప్రా(ప్రశ్నన్యూస్)** ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకుడు రాగిడి లక్ష్మా రెడ్డని అడ్డుకుని తరిమికొడతామని హెచ్చరించారు బీఆరెఎస్ నాయకులు. శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ గడిచిన నాలుగున్నర సంవత్సరాల్లో ఎమ్మెల్యే నిత్యం ప్రజల మధ్యన ఉంటూ ప్రజాసమస్యలను పరిష్కరించడమే ధ్యేయంగా పనిచేస్తుంటే కాంగ్రెస్ నాయకులు విమర్శించడం సరికాదన్నారు. బేతి సుభాష్ రెడ్డి ఎమ్మెల్యే అయిన తరువాత 450కోట్ల నిధులు నియోజకవర్గ అభివృద్ధికోసం తెలంగాణ ప్రభుత్వం ద్వారా తీసుకొచ్చారని,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,సిసి రోడ్లు ఏర్పాటు చేశారని, దళితకె బంధు,కళ్యాణాలక్ష్మి, షాదిముభారఖ్,వృద్ధాప్య పింఛన్,వికలాంగుల పింఛన్ అరుహులైన పేద ప్రజలకు ఇప్పించిన ఘనత ఎమ్మెల్యే కు చెందుతుందని అన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి జరగలేదని చెప్పడం విడ్డూరంగా ఉందని, లక్ష్మా రెడ్డి ఉప్పల్ నియోజకవర్గంలో ఎక్కడి రమ్మన్నా వచ్చి జరిగిన అభివృద్ధి గురించి చర్చకు సిద్ధం అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జౌన్ల ప్రభాకర్ రెడ్డి,కత్తుల రాజ్ కుమార్,డప్పు గిరి బాబు,కుమార్ స్వామి,రెడ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బోధిధర్మ ఆయుర్వేద ట్రస్ట్ సేవలు అద్భుతం

**- ఆపరేషన్ లేకుండా కాలు నొప్పి పూర్తిగా తగ్గిపోయింది**

**- రెండు అడుగులు నడిచి కింద పడే వాన్ని ఇప్పుడు చక్కగా నడుస్తున్నాను**

**- ఎంతోమంది రోగులకు ప్రాణదాతగా నిలుస్తున్న డాక్టర్ శ్రీనివాస్ గురూజీ**





**బోడుప్పల్ (ప్రశ్న న్యూస్)** బోధిధర్మ ఆయుర్వేద ట్రస్ట్ అందిస్తున్న వైద్య సేవలు అద్భుతంగా ఉన్నాయని వనస్థలిపురానికి చెందిన శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనంపై వెళ్తున్నప్పుడు కిందపడడంతో కాలు మోకాలి వద్ద బొక్క విరగడంతో పాటు దెబ్బ తలిగి విపరీతమైన వాపు వచ్చిందని దానితో ప్రైవేటు ఆసుపత్రికి వెళితే ఆపరేషన్ చేయాలని రాడు వేయాలని తెలపడంతో కుటుంబ సభ్యులు భయాందోళనకు గురై బోడుప్పల్ లోని బోధిధర్మ ఆయుర్వేద క్లినిక్ డాక్టర్ శ్రీనివాస్ గురూజీని సంప్రదించడంతో తనకు జరిగిన గాయంపై ఎలాంటి చింత వద్దని ఆయుర్వేద మందులతో అద్భుతాలు చూస్తారని శ్రీనివాస్ గురూజీ చెప్పడంతో వెంటనే ఆయుర్వేద మందులను తీసుకొని నెల రోజులు తర్వాత మంచిగా నడుచుకుంటూ రావడం జరిగిందని ఎంతో సంతోషంగా తెలిపారు. అదే విధంగా ఈ మందులు వాడడం వల్ల తన ఒంటిలో శక్తి వచ్చిందని కాలు దెబ్బ, వాపులు పూర్తిగా నయమైనాయని అదే కాకుండా రెండు అడుగులు నడిసి కింద పడే వాడినని కానీ ఇప్పుడు ఎలాంటి సహాయం లేకుండా చక్కగా నడుస్తున్నానని శ్రీనివాస్ ఆనందంతో తెలిపారు. ఈ అద్భుతమైన వైద్యం అందించిన డాక్టర్ శ్రీనివాస్ గురూజీ కి కృతజ్ఞతలు తెలిపారు. ఆయుర్వేదంలో అద్భుతమైన చికిత్స చేస్తూ అనారోగ్యాలను తొలగిస్తూ ప్రజల ప్రాణాలకు భరోసా ఇస్తున్న బోధిధర్మ ఆయుర్వేద ట్రస్ట్ సేవకు కృతజ్ఞతలు తెలిపారు. అన్ని రకాల రోగాలకు నాణ్యమైన ఆయుర్వేద మందులు అందించడం చాలా సంతోషకరమన్నారు.

**బోధిధర్మ ఆయుర్వేద ట్రస్ట్ ఫోన్ నెంబర్లు**
**7993118769 9505596430**

# దుబ్బాక అభివృద్ధికి అడుగడుగునా ఆటంకాలు కలిగిస్తున్న కొందరు నాయకులు

**- ఎమ్మెల్యే రఘునందన్ రావు**



**సిద్దిపేట (ప్రశ్నన్యూస్):** దుబ్బాక అభివృద్ధి విషయంలో కొందరు నాయకులు అడుగడుగునా ఆటంకాలు కల్పించడం బాధాకరమని ఎమ్మెల్యే రఘునందన్ రావు అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ... 2016లో సీఎం దుబ్బాకకు వచ్చినప్పుడు ఫైర్ స్టేషన్ కొరకు ఒక ఎకరం భూమి రైతు ఇస్తే ఇంతవరకు ఎలాంటి నిర్మాణం లేదని ఆవేదన చెందారు. సాక్షాత్తు సీఎం చెప్పిన మున్సిపల్ భవనానికి కూడా అతీగతీ లేదంటే అర్థం వీరి కపట ప్రేమ అర్థం చేసుకోవచ్చన్నారు. గజ్వేల్, సిద్దిపేటలో ఆగమేఘాల మీద భవనాలు నిర్మించారని.. దుబ్బాకలో ఎందుకు నిర్మించరని ప్రశ్నించారు. సిద్దిపేటలో విపంచి, గజ్వేల్‌లో మహంతి ఆడిటోరియం ఎట్లా పూర్తి చేశారు?.. దుబ్బాకలో ఎందుకు చేయడం లేదని నిలదీశారు. టీయూఎఫ్ఐడీసీ నిధులు వచ్చి 16 నెలలు గడిచినా ఎలాంటి టౌన్ అభివృద్ధి చేస్తలేరు.. చేయనిస్తలేరని అన్నారు. అన్ని నియోజకవర్గాల్లో ఐఓసీ భవనాలు పూర్తి అయిన దుబ్బాకలో ఇంకా కాలేదన్నారు. ప్రతి పక్షాలు ఉన్న చోట ఒక న్యాయం పాలక పక్షం ఉన్న చోట ఒక న్యాయం దురదృష్టకరమన్నారు.

# ఆంధ్రావాళ్ల డబ్బుతో పార్టీ పెట్టిన కేసీఆర్

**- చంద్రబాబు చెప్పులు మోశాడు - బషీర్ బాగ్ కాల్పులకు కేసీఆర్, పోచారం, గుత్తాలే కారణమని ఆరోపణ**
**- టీడీపీ దయాదాక్షిణ్యాలతో కేసీఆర్ రాజకీయ మనుగడ సాగించాడన్న రేవంత్**
**- బొజ్జల ఆర్థిక సాయంతోనే కేసీఆర్ పార్టీ పెట్టారని వ్యాఖ్య - కేసీఆర్ ను ఓడించేందుకు మా కార్యకర్త చాలన్న రేవంత్**
**- 3500 సబ్ స్టేషన్ల వద్దకు వెళ్లి చూద్దామా? అని సవాల్ - తెలంగాణ మంత్రుల వాదనలో పస లేదని వ్యాఖ్య**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ సీఎం కేసీఆర్‌పై టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. ఆంధ్రా నేతల ఆర్థిక సహకారంతోనే కేసీఆర్ పార్టీని పెట్టారని, చంద్రబాబు చెప్పులు మోశారని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. గాంధీ భవన్ లో ఆయన ఈ రోజు మీడియాతో మాట్లాడుతూ, కౌన్సిల్ చైర్మన్, అసెంబ్లీ స్పీకర్‌లు రాజకీయాలు మాట్లాడటంపై కూడా విమర్శలు గుప్పించారు.

### టీడీపీ దయాదాక్షిణ్యాలతో రాజకీయ మనుగడ

బషీర్ బాగ్ కాల్పులకు కేసీఆర్, పోచారం, గుత్తాలు కారణమని ఆరోపించారు. టీడీపీలో నాడు రైతు వ్యతిరేక నిర్ణయాలు చేసింది కేసీఆరేనన్నారు. తెలంగాణ మంత్రులు విద్యుత్ విషయంలో వితండవాదం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2009కి ముందు టీడీపీపై రంకెలు వేసిన కేసీఆర్ ఆ తర్వాత అదే పార్టీతో పొత్తు పెట్టుకొని.. తెలుగుదేశం దయాదాక్షిణ్యాలతో రాజకీయాల్లో మళ్లీ మనుగడ సాగించారన్నారు. అప్పుడే కేటీఆర్ టీడీపీ సహకారంతో సిరిసిల్లలో చావుతప్పి కన్నులొట్టపోయిన చందంగా 150 ఓట్ల మెజార్టీతో గెలిచారన్నారు. ఇదీ మీ చరిత్ర ఓ పక్క టీడీపీ, మరోపక్క కాంగ్రెస్ పార్టీతో మీరు బతికారని, పరాన్నజీవులని ధ్వజమెత్తారు. ఆ పార్టీలతో బతికి అదే పార్టీలను తిట్టే నీచ సంస్కృతి మీది అన్నారు. మంత్రి పదవి కోసం కేసీఆర్ నాడు చంద్రబాబు చెప్పులు మోశారన్నారు. బొజ్జల గోపాలకృష్ణరెడ్డి ఆర్థిక సాయంతోనే కేసీఆర్ పార్టీ పెట్టారని షాకింగ్ కామెంట్స్ చేశారు. అంటే ఆంధ్రా వాళ్ల డబ్బుతోనే కేసీఆర్ తెలంగాణ కోసం పార్టీ పెట్టారన్నారు. అప్పట్లో చంద్రబాబు అపాయింటుమెంట్ కోసం కేసీఆర్ వేమూరి రాధాకృష్ణ సహా పలువురిని బతిమిలాడారని ధ్వజమెత్తారు.

### రాజకీయాలు మాట్లాడవచ్చా?

శాసన సభ స్పీకర్ పోచారం, కౌన్సిల్ చైర్మన్ సుఖేందర్ రెడ్డిలు రాజకీయాలు మాట్లాడవచ్చా? అని రేవంత్ ప్రశ్నించారు. రాజకీయాలు మాట్లాడటమే కాకుండా.. ప్రతిపక్ష పార్టీలను విమర్శిస్తున్నారని ధ్వజమెత్తారు. వారికి వయసు, ఒళ్లు పెరిగింది కానీ బుద్ధి పెరగలేదన్నారు. స్వామిగౌడ్ లాంటి వారిని చూసి నేర్చుకోవాలన్నారు. పోచారం తన కొడుకు అక్రమ దందాలు, కేసుల నుండి తప్పించుకోవడానికి కేసీఆర్ చెప్పులు మోస్తున్నారని, బూట్లు నాకుతున్నారని ధ్వజమెత్తారు. నీకు సిగ్గుందా? అని అడుగుతున్నానని.. స్పీకర్ గా ఉండి కేసీఆర్ బూట్లు నాకే పరిస్థితి ఎందుకు వచ్చిందని దుయ్యబట్టారు. సుఖేందర్ రెడ్డి మూలన పడితే టీడీపీ, ఆ తర్వాత కాంగ్రెస్ ఆయనకు జీవం పోశాయన్నారు. కొడుకుకు టిక్కెట్ కోసం కౌన్సిల్ చైర్మన్ పదవిని తాకట్టు పెట్టారన్నారు. ఇప్పటికే కోమటిరెడ్డి నిన్ను బండకేసి కొట్టారని, ఇప్పుడు కొడుకు టిక్కెట్ కోసం పదవిని తాకట్టు పెడతావా? అని ప్రశ్నించారు. పోచారం, గుత్తాలను రైతు కులం నుండి బహిష్కరించాలని, గవర్నర్ వారిని బర్తరఫ్ చేయాలన్నారు. వీరు పార్టీలకు ద్రోహం చేశారని, నమ్మిన నాయకులను మోసం చేశారని, ఇప్పుడు ప్రజలకు కూడా ద్రోహం చేస్తున్నారన్నారు. కొడుకుల కోసం ఇంతగా దిగజారుతారా? అని ప్రశ్నించారు.

తెలంగాణ సీఎం కేసీఆర్ కు దమ్ముంటే గజ్వేల్ నుండి మళ్లీ పోటీ చేయాలని, అలాగే సిట్టింగులందరికీ టిక్కెట్లు ఇవ్వాలని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి సవాల్ చేశారు. మీడియా లీడ్ ఇదే నేను చెప్పింది రాయండి అంటూ విలేకరులకు సూచించారు. మీడియాతో మాట్లాడుతూ గజ్వేల్ లో కేసీఆర్ ను ఓడించేందుకు తాను అవసరం లేదని, తమ పార్టీ కార్యకర్త చాలు అన్నారు. కేసీఆర్ కు దమ్ముంటే గజ్వేల్ నుండి పోటీ చేయాలని, లేదంటే మాడ అని ఒప్పుకోవాలన్నారు. కేసీఆర్ ఎక్కడి నుండి పోటీ చేస్తే తాను అక్కడి నుండి సిద్ధమని బీజేపీ నేత ఈటల రాజేందర్ చెప్పారని, ఆయన పోటీ చేస్తారా? అడగండి అన్నారు. విద్యుత్ తో తెలంగాణలో వెలుగులు నింపిందే నిజమైతే బీఆర్ఎస్ లో ఎవరిచోట్ల వారు పోటీ చేయాలన్నారు. తన సవాల్ కు కేటీఆర్ సిద్ధమా? అని ప్రశ్నించారు. కేసీఆర్ స్వప్రయోజనాల కోసం ఏమైనా చేస్తారని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో తాను ఎక్కడ నుండి పోటీ చేస్తే గెలుస్తానో కేసీఆర్ సర్వేలు చేయించుకుంటున్నారని, కానీ గజ్వేల్ నుండే పోటీ చేసి, సత్తా నిరూపించుకోవాలన్నారు. కేసీఆర్ మూడోసారి సీఎం అవుతారని చెబుతున్నారని, కానీ మీ ముఖం అద్దంలో చూసుకోవాలని ఎద్దేవా చేశారు.

**సబ్ స్టేషన్ల వద్దకు వెళదామా?** రాష్ట్రంలో 3500 సబ్ స్టేషన్లు ఉన్నాయని, 24 గంటల విద్యుత్ ఉందని అక్కడకు వెళ్లి చూద్దామా? అని సవాల్ చేశారు. విద్యుత్ ఇచ్చినట్లు తేలితే ఆ ప్రాంతాల్లో కాంగ్రెస్ ఓటు అడగదని, 24 గంటలు ఇవ్వలేదని తేలితే బీఆర్ఎస్ ఓట్లు అడగకూడదన్నారు. సిగ్గు.. శరం ఉంటే ఈ సవాల్ స్వీకరించాలని బీఆర్ఎస్ నేతలను ఉద్దేశించి అన్నారు. విద్యుత్ విషయంలో తెలంగాణ మంత్రుల వాదనలో పస లేదన్నారు. వచ్చే ఎన్నికల తర్వాత వ్యవసాయానికి కాంగ్రెస్ 24 గంటల విద్యుత్ ఇస్తుందని, కేసీఆర్ కరెంట్ అవినీతిని అంతం చేస్తుందన్నారు. పార్టీ పిరాయించిన తలసాని, మల్లారెడ్డి, గుత్తా, పోచారం, ఇంద్రకరణ్, గంగుల, నిరంజన్ రెడ్డి, ఊసరవెల్లి దయాకర్.. వీరిని మంత్రివర్గంలోకి తీసుకున్నారన్నారు. మహిళల గురించి మాట్లాడవద్దని.. కానీ ఆ అక్క, ఈ అక్క ఎక్కడున్నారో అందరికీ తెలుసునని వ్యాఖ్యానించారు. ఎమ్మెల్యేలను, ఎంపీలను సచివాలయంలోకి కూడా రానివ్వడం లేదన్నారు. సలహాదారులుగా అవినీతిపరులను పెట్టుకున్నారని ఆరోపించారు.

# మాతశిశు కేంద్రాన్ని తనిఖీ చేసిన మంత్రి హరీష్ రావు



**జగిత్యాల(ప్రశ్నన్యూస్)** వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు శనివారం నాడు జగిత్యాల జిల్లా కేంద్రంలోని మాత శిశు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసారు. రోగులను కలిసి వైద్యం ఏ విధంగా అందుతుందని ఆరా తీసారు. మాత శిశు కేంద్రంలో సూపరిండెంట్ రాములు లేకపోవడంతో మంతరి అసహనం వ్యక్తం చేసారు. ఆస్పత్రిలో సిబ్బంది సరిగా లేకపోవడంతో డ్యూటీ టైం లో ఎక్కడికి వెళ్లారని ప్రశ్నించారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588